RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 337 బుధవారం 09 - 07 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

# ఢిల్లీలో బిజీ బిజీగా సీఎం రేవంత్

- కేంద్రమంత్రికి వినతి పత్రం
- పలువురు కేంద్ర మంత్రులతో ఆయన వరుసగా సమావేశం
- కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం
- తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు
- ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు
- జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి



న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ అవుతున్నారు. అందులోభాగంగా మంగళవారం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక - మిగతా 2 లో

## వైఎస్సార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు

- ఢిల్లీలో వైఎస్సార్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్
- ఇందిరమ్మ ఇళ్లు, రుణమాఫీతో వైఎస్సార్ ప్రజల మనసు గెలిచారన్న ముఖ్యమంత్రి
- రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నది వైఎస్సార్ ఆశయమని వ్యాఖ్య
- ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని స్పష్టీకరణ
- మాజీ ప్రధాని చంద్రశేఖర్ వర్ధంతి సందర్భంగా ఆయనకూ నివాళులు



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. మంగళవారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. - మిగతా 2 లో

## మా అనుభవం ముందు కేటీఆర్ ఒక జీరో

- ముఖ్యమంత్రి రేవంత్‌తో చర్చించే స్థాయి కేటీఆర్‌కు లేదు
- కేటీఆర్ సర్పంచ్‌గానైనా గెలిచారా అని ప్రశ్న
- పదవి పోగానే కేటీఆర్ అల్లాడిపోతున్నారని వ్యాఖ్యలు
- గాడిదలు లాంటి మాటలంటే సహించేది లేదని హెచ్చరిక
- కేటీఆర్ విమర్శలు ఆపితే మేమూ ఆపేస్తామన్న జగ్గారెడ్డి



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తమ సుదీర్ఘ రాజకీయ అనుభవం ముందు కేటీఆర్ ఒక జీరో అని, ఆయన ఒక చిన్న పిల్లాడిలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి - మిగతా 2 లో

## అంతరిక్షం నుంచి విద్యార్థులతో ముచ్చటించిన శుభాంశు శుక్లా

- ఆసక్తికర విషయాల వెల్లడి
- ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ నుంచి విద్యార్థులతో మాట్లాడారు
- హ్యామ్ రేడియో సాయంతో మాట్లాడిన ఆయన విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు
- భవిష్యత్తులో వ్యోమగాములు కావొచ్చని, చంద్రుడిపైనా నడుస్తారని విద్యార్థులకు చెప్పారు
- 10 నిమిషాల పాటు మాట్లాడిన ఆయన
- ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌లో అనుభవాలను పంచుకున్నారు



ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ నుంచి విద్యార్థులతో మాట్లాడారు భారత వ్యోమగామి శుభాంశు శుక్లా. భవిష్యత్తులో వ్యోమగాములు కావొచ్చని, చంద్రుడిపైనా నడుస్తారని విద్యార్థులకు చెప్పారు. హ్యామ్ రేడియో సాయంతో మాట్లాడిన ఆయన విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. "నేను త్వరలోనే తిరిగి వచ్చి మీకు మార్గనిర్దేశం చేస్తాను. మీలో చాలా మంది వ్యోమగాములు కావొచ్చు. కష్టపడి పని చేయండి. మిమ్మల్ని మీరు నమ్మండి. - మిగతా 2 లో

# రాజ్యాంగంతోనే రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం

- దేశంలో అన్నింటికన్నా రాజ్యాంగమే అత్యున్నతమైనదని అంబేద్కర్ చెప్పినట్లు వ్యాఖ్య
- రాజ్యాంగం ద్వారానే పౌరులకు రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం దక్కుతుంది
- న్యాయవ్యవస్థపై కార్యనిర్వాహక వ్యవస్థ జోక్యం చేసుకోకుండా ఉండకుండా స్వేచ్ఛగా ఉండాలని ఆకాంక్షించారన్నారు
- మహారాష్ట్ర అసెంబ్లీ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సీజేఐ జస్టిస్‌బీఆర్ గవాయ్



రాజ్యాంగం ద్వారానే పౌరులకు రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం దక్కుతుందని అంబేద్కర్ చెప్పారని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. దేశంలో అన్నింటికన్నా రాజ్యాంగమే అత్యున్నతమైనదని చెప్పిన అంబేద్కర్, న్యాయవ్యవస్థపై కార్యనిర్వాహక వ్యవస్థ జోక్యం చేసుకోకుండా ఉండకుండా స్వేచ్ఛగా ఉండాలని ఆకాంక్షించారన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సీజేఐ జస్టిస్‌బీఆర్ గవాయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. పౌరుల హక్కులను కాపాడేందుకు న్యాయవ్యవస్థ కాపలాగా ఉండాలని అంబేద్కర్ తెలిపారని పేర్కొన్నారు. యుద్ధ సమయంలో మనందరిని రాజ్యాంగం ఐక్యంగా ఉంచుతుందని అంబేద్కర్ అభిప్రాయపడినట్లు చెప్పారు. రాజ్యాంగం నిశ్చలంగా ఉండదని, ఇది ఎప్పుడూ మారుతూ - మిగతా 2 లో

## ఉత్తరాదిన భారీ వానలు

- మరో నాలుగు రోజుల పాటు విస్తారమైన వర్షాలు!
- నైరుతి రుతుపవనాలతో ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు
- ముఖ్యంగా ఉత్తర్‌ప్రదేశ్, బంగాల్, గుజరాత్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, జమ్ముకశ్మీర్ రాష్ట్రాల్లో ఎడతెరపిలేని వర్షాలు
- వర్షాలు కారణంగా జనజీవనం అస్తవ్యస్తం
- రోడ్లన్నీ నదులుగా మారాయి.
- నదీ నీటి మట్టం పెరగడం వల్ల పరివాహక ప్రాంతాలు జలమయం



దేశవ్యాప్తంగా రుతుపవనాల కారణంగా ఉత్తరాదీ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తర్‌ప్రదేశ్, బంగాల్, గుజరాత్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, జమ్ముకశ్మీర్ రాష్ట్రాల్లో ఎడతెరపిలేని వర్షాలు కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. రోడ్లన్నీ నదులుగా మారాయి. కొన్ని చోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. అంతేకాకుండాగంగా నదీ నీటి మట్టం - మిగతా 2 లో

# శ్రీశైలం కృష్ణమ్మకు జలహారతి

- శ్రీశైలంలో సీఎం చంద్రబాబు పర్యటన
- రాయలసీమ రతనాల సీమ కావాలని మల్లన్నను ప్రార్థించా
- జులై తొలివారంలోనే నిండిన జలాశయం
- ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి సాగర్‌కు నీటి విడుదల, కృష్ణమ్మకు జలహారతి
- రాయలసీమను రతనాల సీమగా మార్చడమే లక్ష్యం
- జీడిపల్లి, కుప్పానికి నీటి విడుదలకు గడువు నిర్దేశం
- గత ప్రభుత్వం సీమను పట్టించుకోలేదని విమర్శ



శ్రీశైలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీశైలం ప్రాజెక్టు వద్ద కృష్ణమ్మకు జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత జలాశయం వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించారు. ప్రవాహం వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. ఆ తర్వాత రైతులతో కలిసి చంద్రబాబు జలాశయం గేట్లను ఎత్తి సాగర్?కు నీటిని విడుదల చేశారు. 6, 7, 8, 11 నంబర్ గేట్లు ఎత్తారు. దీంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది.

**శ్రీశైలం ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి సాగర్‌కు నీటి విడుదల**

తన జీవితంలో ఇవాళ చాలా సంతోషకరమైన రోజు అని చంద్రబాబు పేర్కొన్నారు. జులై తొలివారంలోనే శ్రీశైలం నిండటం శుభపరిణామమని తెలిపారు. పైనుంచి వచ్చిన జలాలతో ప్రాజెక్టు నిండుగా - మిగతా 2 లో

## ఏపీ రియాలిటీ రంగంలో పెట్టుబడులు పెట్టండి



- ప్రెస్టీజ్ గ్రూప్‌కు మంత్రి నారా లోకేశ్ ఆహ్వానం
- బెంగళూరులో ప్రెస్టీజ్ గ్రూప్ ఛైర్మన్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ
- ఏపీ రియాల్టీ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానం
- అమరావతి, విశాఖ, రాయలసీమలో అభివృద్ధిని వివరించిన లోకేశ్
- 'ప్లగ్ అండ్ ప్లే' మోడల్‌కు సహకరించాలని విజ్ఞప్తి
- పెట్టుబడుల అంశాన్ని పరిశీలిస్తామన్న ప్రెస్టీజ్ గ్రూప్
- ఏడాదిలోనే రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్న మంత్రి

ఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ ప్రెస్టీజ్ గ్రూప్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు బెంగళూరులో ప్రెస్టీజ్ గ్రూప్ ఛైర్మన్ ఇర్ఫాన్ రజాక్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాయాద్ నౌమాన్‌లతో లోకేశ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు - మిగతా 2 లో

## గతంలో ప్రసన్నకుమార్ రెడ్డి నాపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారు



- టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్నకుమార్ వ్యాఖ్యల దుమారం
- వైసీపీలో మహిళలను అగౌరవపరిచే సంస్కృతి ఉందంటూ విమర్శ
- గతంలో తనపైనా ప్రసన్నకుమార్ అనుచిత వ్యాఖ్యలు చేశారని వెల్లడి

టీడీపీ మహిళా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని ఉద్దేశించి వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ప్రసన్న కుమార్‌ను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వైసీపీ అధినేత జగన్‌కు ఆమె సూచించారు. మహిళలను అగౌరవపరిచే వారిపై చర్యలు తీసుకోవాలని, దీనిపై జగన్ సమాధానం చెప్పాలని - మిగతా 2 లో

## మొదటిపేజీ తరువాయి

# ఏపీ రియాలిటీ రంగంలో పెట్టుబడులు పెట్టండి



ప్రస్తుతం పూర్తి అనుకూల వాతావరణం ఉందని ఈ సందర్భంగా ఆయన వారికి వివరించారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని లోకేశ్ వారికి వివరిస్తూ, "సుమారు రూ.65 వేల కోట్ల వ్యయంతో అమరావతి రాజధాని పనులు వేగంగా సాగుతున్నాయి. గూగుల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థల రాకతో విశాఖపట్నం ఐటీ హబ్‌గా రూపాంతరం చెందుతోంది. మరోవైపు రాయలసీమలో రిలయన్స్, రెన్యూ వంటి సంస్థలు గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి" అని తెలిపారు. గడిచిన ఏడాది కాలంలోనే వివిధ సంస్థలు రాష్ట్రంలో రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టాయని ఆయన గుర్తుచేశారు. ఏపీలో 'ప్లగ్ అండ్ ప్లే' పద్ధతిలో మౌలిక వసతుల కల్పనకు సహకరించాలని లోకేశ్ కోరారు.మంత్రి విజ్ఞప్తిపై ప్రెస్టీజ్ గ్రూప్ ఛైర్మన్ ఇర్ఫాన్ రజాక్ సానుకూలంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశాలను తప్పకుండా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాగా, దేశంలోని 13 ప్రధాన నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న ప్రెస్టీజ్ గ్రూప్ ఇప్పటివరకు 350కి పైగా ప్రాజెక్టులను పూర్తి చేసింది. రియల్ ఎస్టేట్ రంగంలో క్రిసిల్ డీఏ1ం రేటింగ్ పొందిన ఏకైక భారతీయ సంస్థ ఇదే కావడం గమనార్హం.

# గతంలో ప్రసన్నకుమార్ రెడ్డి నాపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారు



ఆమె డిమాండ్ చేశారు.విజయనగరం జిల్లా బొబ్బిలి పర్యటనలో భాగంగా ఆమె 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "మహిళా ఎమ్మెల్యేలను మరింత గౌరవించాల్సింది పోయి, ఇలా అనుచితంగా మాట్లాడటం దుర్మార్గం. దమ్ముంటే ఆ వ్యాఖ్యల వీడియోను తన తల్లికి, భార్యకు, బిడ్డకు చూపించాలి" అని ప్రసన్న కుమార్‌కు అనిత సవాల్ విసిరారు. గతంలో తనపై కూడా ప్రసన్న కుమార్ ఇలాగే ఇష్టానుసారంగా మాట్లాడారని ఆమె గుర్తుచేశారు.వైసీపీలో మహిళలను అగౌరవపరిచే సంస్కృతి ఉందని, సజ్జల రామకృష్ణారెడ్డి మొదలు అనేక మంది నేతలు మహిళలను కించపరిచేలా మాట్లాడారని ఆమె విమర్శించారు. "సొంత తల్లిని, చెల్లిని గౌరవించని జగన్‌కు రాజకీయ విలువలు ముఖ్యమా? ఈ తరహా వ్యాఖ్యల వల్లే మహిళలు రాజకీయాల్లోకి రావాలంటే భయపడుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో శాంతిభద్రతలను గాలికొదిలేశారని, ఎన్డీఏ ప్రభుత్వంలో పోలీస్ శాఖలో మార్పులు తెస్తున్నామని అనిత తెలిపారు. గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని, గంజాయి కేసుల్లో పట్టుబడిన వారి ఆస్తులను సైతం జప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# ఢిల్లీలో బిజీ బిజీగా సీఎం రేవంత్



కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ - వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ - బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ - విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు.ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ - బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.c

# మా అనుభవం ముందు కేటీఆర్ ఒక జీరో

రేవంత్ రెడ్డిని చర్చకు పిలిచే స్థాయి కేటీఆర్‌కు లేదని అన్నారు.మంగళవారం నాడు గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి, కేటీఆర్ రాజకీయ ప్రస్థానాన్ని ప్రశ్నించారు. "మేమంతా ఎన్నో వ్యయప్రయాసలకోర్చి క్షేత్రస్థాయి నుంచి నాయకులుగా ఎదిగాం. కేటీఆర్ తన తండ్రి సీటిస్తే నేరుగా ఎమ్మెల్యే అయ్యారు. ఆయనెప్పుడైనా సర్పంచ్‌గా గెలిచారా? జడ్పీటీసీగా గెలిచారా? రాజకీయాల్లోని కష్టనష్టాలు, ఒడిదుడుకులు ఆయనకు ఎలా తెలుస్తాయి?" అని జగ్గారెడ్డి నిలదీశారు.కేటీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్నారని, కాంగ్రెస్ నేతలను "గాడిదలు" అంటూ విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. "మీరు మమ్మల్ని ఒక మాట అంటే మేము పది మాటలు అంటాం. మీరు ముఖ్యమంత్రిని దూషించడం ఆపేస్తే, మేము కూడా ప్రతి విమర్శలు ఆపేస్తాం" అని స్పష్టం చేశారు.18 నెలలు అధికారం లేకపోయేసరికి కేటీఆర్ గట్టున పడ్డ చేపలా కొట్టుకుంటున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. సోదరి కవిత అరెస్టు వ్యవహారంతో ఆయన తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని, అందుకే తరచూ విదేశీ పర్యటనలకు వెళుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌ను విమర్శించే ముందు కేటీఆర్ బాగా అధ్యయనం చేయాలని సూచించారు.

# శ్రీశైలం కృష్ణమ్మకు జలహారతి

మొదటిపేజీ తరువాయి

ఉందన్నారు. ప్రస్తుతం జలాశయంలో 200 టీఎంసీలు ఉన్నట్లు వివరించారు. శ్రీశైలం మల్లన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించానని రాయలసీమ రతనాల సీమ కావాలని ఆయణ్ని ప్రార్థించినట్లు చెప్పారు. మల్లన్న ఆశీస్సులతో రాయలసీమ సుభిక్షంగా ఉంటుందని వెల్లడించారు. జలాలే మన సంపద వాటితోనే రైతుల కష్టాలు తీరతాయని సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలని ముఖ్యమంత్రి అభివర్ణించారు."రాయలసీమను ఎవరూ కాపాడలేరని గతంలో చాలామంది అన్నారు. ఈ ప్రాంత స్థితిగతులు మార్చేందుకు ఎన్టీఆర్ నడుం బిగించారు. రాయలసీమ అభివృద్ధికి నావంతు కృషి చేస్తున్నాను. సాగునీటి ప్రాజెక్టులకు రూ.68,000ల కోట్లు ఖర్చు చేశాం.గత ప్రభుత్వం ఐదేళ్లపాటు రాయలసీమను పట్టించుకోలేదు. జీడిపల్లికి నీరు తీసుకెళ్లే బాధ్యత మా ప్రభుత్వానిదే.""పోతిరెడ్డిపాడు, గాలేరు-నగరి, గండికోట అన్నీ మేమే తెచ్చాం. తెలుగుజాతి ప్రపంచంలోనే నంబర్‌వన్ కావాలనేది నా లక్ష్యం. మేం చేసిన అభివృద్ధిని హైదరాబాద్‌లో కొనసాగిస్తున్నారు. ఈ నెల 15 కల్లా జీడిపల్లికి నీళ్లు రావాలని టార్గెట్ విధించాను. ఈ నెల 30 కల్లా కుప్పం, మదనపల్లెకు నీళ్లు తీసుకెళ్తాం. సముద్రంలో కలిసే నీటిని తెలుగు రాష్ట్రాలు వాడుకుంటే మంచిది. ఆ నీటిని వాడుకుంటేనే రెండు రాష్ట్రాల రైతులకు మేలు జరుగుతుంది' అని చంద్రబాబు పేర్కొన్నారు."రాయలసీమకు నీళ్లు వస్తున్నాయంటే పోలవరం వల్లే. సముద్రంలోకి వెళ్లే నీరు, వరద జలాలు వాడుకుంటే అందరికీ మంచిది. రాయలసీమకు ఏమేం చేయాలో నా వద్ద బ్లూప్రింట్ ఉంది. దేశంలో ఎక్కడా లేని రోడ్ల వ్యవస్థ ఈ ప్రాంతంలో ఉంది. మనకాలంలో రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు తినేవాళ్లం. ఇప్పుడంతా తెల్లటి అన్నం తిని షుగర్ వ్యాధి తెచ్చుకుంటున్నారు. ఇప్పుడంతా ఆరోగ్యంపై దృష్టి పెడుతున్నారు చిరుధాన్యాలు తింటున్నారు. అన్ని రకాల పండ్లు పండే ప్రాంతం రాయలసీమ మాత్రమే."కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక హబ్‌లుగా మారుతున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. మన పంటభూములకు సిరిసంపదలు ఇచ్చేది ఈ జలాశయాలేనని చెప్పారు. వంశధార, పోలవరం, బనకచర్ల అనుసంధానం కావాలన్నారు. నదులు అనుసంధానమైతే కరవు అనే మాటే వినబడదని తెలిపారు. నీటిని సమర్థంగా వాడుకుంటే కరవు అనేదే ఉండదని రైతుల ఆదాయం



పెరగాలంటే మెట్ట, ఉద్యాన పంటలు వేయాలని ముఖ్యమంత్రి సూచించారు.అంతకుముందు చంద్రబాబు శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకున్నారు. మల్లన్న సన్నిధికి చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తొలుత రత్నగర్భ గణపతిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం శ్రీశైల మల్లికార్జున స్వామిని, శ్రీ భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకుని అర్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో గోశాలను సందర్శించారు. దర్శన అనంతరం స్వామివారి మండపంలో వేదపండితులు ముఖ్యమంత్రికి వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, భూమా అఖిలప్రియ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంతోనే రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం

మొదటిపేజీ తరువాయి


ఉంటుందని అంబేద్కర్ అన్నారని తెలిపారు. దేశాన్ని పాలించేవారు కుల, మతాలను దాటి కష్టపడి సంపాదించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలని సూచించినట్లు తెలిపారు.

**మహారాష్ట్ర అసెంబ్లీ సన్మానం**

అంతకుముందు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌ను మహారాష్ట్ర అసెంబ్లీ సన్మానించింది. అత్యున్నత న్యాయ పీఠాన్ని అందుకున్న ఆయనను అభినందిస్తూ మహారాష్ట్ర శాసనసభ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది. జస్టిస్? గవాయ్?ను శాసనసభ తరఫున ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ సన్మానించారు.

**రెండో దళిత వ్యక్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్ రికార్డు**

జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ 1960 నవంబర్ 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించారు. సీజేఐ జస్టిస్ గవాయ్ తండ్రి ఆర్ఎస్ గవాయ్ బిహార్, కేరళ గవర్నర్?గా పనిచేశారు. అంబేద్కర్ వాది అయిన ఆర్ ఎస్ గవాయ్ పార్లమెంట్ సభ్యులుగా



కూడా పనిచేశారు. 1985లో లా ప్రాక్టీస్ ప్రారంభించిన తర్వాత, భోసలే వంటి సీనియర్ న్యాయవాదులతో కలిసి పనిచేసి అనతికాలంలోనే స్వతంత్రంగా ప్రాక్టీస్ మొదలుపెట్టారు. ఆ తర్వాత మునిసిపల్ కార్పొరేషన్లు, విశ్వవిద్యాలయాలు, కార్పొరేషన్లకు స్టాండింగ్ కౌన్సిల్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. నాగ్?పుర్ బెంచ్?లో కెరీర్ ప్రారంభించిన ఆయన తన పట్టుదలతో సీజేఐ స్థాయి వరకు ఎదిగారు. జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన రెండో దళిత వ్యక్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్ రికార్డు సాధించారు.

**700 ధర్మాసనాల్లో భాగస్వామి**

2000లో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, అనంతరం నాగ్‌పూర్ బెంచ్‌లో ప్రభుత్వ ప్లీడర్ అయ్యారు. 2003లో హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2005లో శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2019లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన్న 2025 మే 14న భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. కాగా, ఆయన పదవీకాలం 2025 నవంబర్ 23వరకు ఉంటుంది. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన జస్టిస్ గవాయ్ ఆరేళ్ల కాలంలో సుమారు 700 ధర్మాసనాల్లో భాగస్వామిగా ఉన్నారు. అనేక సంచలన కేసుల తీర్పుల్లో భాగస్వామిగా జస్టిస్ గవాయ్? ఉన్నారు.

# అంతరిక్షం నుంచి విద్యార్థులతో ముచ్చటించిన శుభాంశు శుక్లా

మొదటిపేజీ తరువాయి

మీరు ఒకరు చంద్రుడిపైనా నడవచ్చు." అని శుభాంశు శుక్లా చెప్పారు.హ్యామ్ రేడియో సాయంతో 10 నిమిషాల పాటు మాట్లాడిన ఆయన ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌లో అనుభవాలను పంచుకున్నారు. వ్యోమగామిగా శిక్షణ, అంతరిక్షంలో ఆరోగ్యంగా ఉండడం లాంటి విషయాలను వివరించారు. మైక్రో గ్రావిటీ వల్ల మానవ శరీరంలో అనేక మార్పులు వస్తాయని శుక్లా చెప్పారు. అందుకోసమే అంతరిక్షంలో ఆరోగ్యంగా ఉండేందుకు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని తెలిపారు.మేము అంతరిక్షంలో సూర్యుడిని అనుసరించం. ప్రతి 90 నిమిషాలకు మేము భూమి చుట్టూ తిరుగుతాం. ఫలితంగా 16 సార్లు సూర్యోదయం, సూర్యాస్తమాలను చూస్తాం. మనం భూమిపై గ్రావిటీతో పెరుగుతాం. కానీ అంతరిక్షంలో గురుత్వాకర్షణ ఉండదు. ఫలితంగా శరీరంలో అనేక మార్పులు వస్తుంటాయి. వీటిని స్వీకరించేందుకు మన శరీరానికి కొంత సమయం పడుతుంది. నాకు కూడా మొదట్లో కాస్త అస్వస్థతగా అనిపించింది. కొన్ని మందులు వేసుకుని వాటిని అలవాటు చేసుకున్నాను. ఈ మైక్రో గ్రావిటీ వల్ల కండరాలు, ఎముకలపై తీవ్ర ప్రభావం పడుతుంది. అందుకే ప్రతి రోజు ట్రేడ్ మిల్స్, సైకిల్స్, వ్యాయామం చేయాలి. మిషన్? కోసం, భూమిపైకి తిరిగి వచ్చేందుకు ఎల్లప్పుడూ ఫిట్?గా ఉండాలి. ఈ మిషన్?లో శారీరకంగా, మానసికంగా అప్రమత్తంగా ఉండాలి. రోబోటిక్స్, ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ సైతం మా మిషన్?లో అంతర్భాగం. కొన్ని పనులను మేము రోబోటిక్ సాయం చేస్తాం. దీంతో పని సురక్షితంగా పూర్తి అవుతుంది.12 రోజులుగా అంతరిక్షంలో ఉంటున్న శుక్లా, మేఘాలయా, అసోంకు చెందిన విద్యార్థులతో మాట్లాడారు. కొంత మంది విద్యార్థులకు షిల్లాంగ్?లోని నార్త్ ఈస్ట్ స్పేస్? అప్లికేషన్ సెంటర్? నుంచి వ్యోమగామి శుభాంశు శుక్లాతో మాట్లాడే అరుదైన అవకాశాన్ని కల్పించగా, దాదాపు 20 ప్రశ్నలను శుక్లాను అడిగారు.ఆర్మీ పబ్లిక్ స్కూల్? షిల్లాంగ్, ఆల్ఫా హైయర్ సెంకడరీ స్కూల్ నాన్గోప్?, ఆర్య విద్యాపీఠ్ హైస్కూల్ గువాహటి, క్రైస్ట్ సీనియర్ సెంకడరీ స్కూల్ ఉమియమ్, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం బరపణి, ఆర్మీ పబ్లిక్ స్కూల్ ఉమ్?రోయ్?,



బీకే బజోరియా స్కూల్ షిల్లాంగ్?కు చెందిన విద్యార్థులు వ్యోమగామి శుక్లాతో మాట్లాడారు. ఇంతకుముందు కూడా అనేక పాఠశాలలకు చెందిన విద్యార్థులతో శుక్లా మాట్లాడారు. అంతరిక్షంపై విద్యార్థుల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.కాగా, యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఫాల్కన్-9 రాకెట్ ద్వారా భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతోపాటు పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ -విస్నీవ్‌స్కీ (పోలండ్), టిబర్ కపు (హంగరీ) అంతరిక్షంలోకి ప్రవేశించారు. భారత కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు అమెరికాలోని కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి బయలుదేరిన వారి స్పేస్‌క్రాఫ్ట్ గురువారం సాయంత్రం ఐఎస్ఎస్‌కు చేరుకుంది. సాయంత్రం డాకింగ్ ప్రక్రియ పూర్తవ్వగా, కొద్దిసేపటికే వీరంతా ఐఎస్ఎస్‌లోకి ప్రవేశించారు. అక్కడ 14 రోజులు గడపనున్నారు.

# ఉత్తరాదిన భారీ వానలు



మొదటిపేజీ తరువాయి

క్రమంగా పెరగడం వల్ల పరివాహక ప్రాంతాలు జలమయ్యాయి. ఇదిలా ఉండగా మరో నాలుగు రోజులు పాటు విస్తారమైన వానలు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, వారణాసిలోని ఘాట్‌లు నీట మునిగిపోయాయి. వందలాది మంది భక్తులను ఆకర్షించే గంగాహారతి నిర్వహణ వేదిక వరకు నీరు చేరుకుంది. ఫలితంగా గంగా హారతి స్థలిని మారుస్తారనే ప్రచారంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. ఇంకో రెండు అడుగుల మేర నీటి మట్టం పెరిగితే గంగా హారతి ఇచ్చే ప్రాంతం పూర్తిగా కనుమరుగు అవుతుందని స్థానికులు చెప్పారు.అయోధ్యలో కూడా సరయూ నది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో నీటిమట్టం ప్రమాదకర స్థాయిని దాటింది. గంగా, సరయూ నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే ఘాట్‌ల వద్ద అదనపు బృందాలతో పాటు రెస్క్యూ సిబ్బందిని మోహరించారు. స్నానం ఆచరించేందుకు భక్తులు నది లోపలికి వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. తాము సూచించిన నిర్దిష్ట ప్రాంతాల్లో మాత్రమే పుణ్యస్నానాలు ఆచరించాలని భక్తులకు సూచించారు. బోటులో ఎనిమిది మంది మించి ప్రయాణం చేయవద్దని హెచ్చరించారు.

**రాజస్థాన్?లో జులై 10నుంచి భారీ వర్షాలు**

రుతుపవనాల కారణంగా రాజస్థాన్?లో జులై 10వ తేదీ నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. 12వ తేదీ నుంచి మరింత పెరిగే అవకాశం ఉందని సూచించింది. అసోం, మధ్యప్రదేశ్, మహారాష్ట్రాల్లో ప్రవహిస్తున్న నదులు ప్రమాదకర స్థాయి మించి ప్రవహిస్తున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాలో వరదలు ముంచేత్తున్నాయి. జమ్ముకశ్మీర్?లో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి.

**ఉత్తరాఖండ్‌లో భూకంపం**

మరోవైపు ఉత్తరాఖండ్?లోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. నదులు, వాగులు పొంగిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. రోడ్లు, ఇళ్లు నీట మునిగాయి. ఇదిలా ఉండగా ఉత్తరకాశి జిల్లాలో 3.2 తీవ్రతో మంగళవారం మధ్యాహ్నం భూకంపం సంభవించింది. దీంతో ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు.

**గుజరాత్‌లో హై అలర్ట్**

గుజరాత్?లో ఇప్పటివరకు 413.52 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం కంటే 46 శాతం ఎక్కువ అని అధికారులు పేర్కొంటున్నారు. అధిక వర్షపాతం కారణంగా గుజరాత్?లోని డ్యామ్?ల్లో నీటమట్టం పెరిగిపోయింది. దీంతో హై అలర్ట్? ప్రకటించారు. నదీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. జూన్? 11వ తేదీ వరకు మత్స్యకారులను సముద్రంలోకి పోవద్దని వాతావర్ణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

**బంగాల్‌లో ఆరెంజ్ అలర్ట్**

మంగళవారం తెల్లవారుజాము నుంచే కోల్?కతా సహా బంగాల్?లోని పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రోడ్లు, ఇళ్లు నీట మునిగాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. ఈ క్రమంలోనే దక్షిణ బంగాల్?లోని ఐదు జిల్లాలకు వాతావరణ శాఖ అరెంజ్ అలర్ట్? జారీ చేసింది. మోస్తరు నుంచి ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇళ్లలో నుంచి ఎవరూ బయటకు రావొద్దని సూచించింది.

# వైఎస్సార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు



ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ తన సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, జలయజ్ఞం, ఔటర్ రింగు రోడ్డు, పింఛన్ల పెంపు వంటి కార్యక్రమాల ద్వారా ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తుచేశారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలన్నదే వైఎస్సార్ ఆశయమని, ఆయన కలను నెరవేర్చేందుకు తామంతా కృషి చేస్తామని స్పష్టం చేశారు.అనంతరం, మాజీ ప్రధానమంత్రి చంద్రశేఖర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రధానిగా చంద్రశేఖర్ అందించిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలో కాంగ్రెస్ నేతగా కీలక విధాన నిర్ణయాల్లో పాలుపంచుకున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
బుధవారం 09 - 07 - 2025

## శిశు మందిర్ పాఠశాలలో నమూనా ఎన్నికలు



**ముధోల్, 08జూలై (తెలంగాణ సేన న్యూస్)** : ముధోల్:మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో మంగ ళవారం నమూనా ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భం గా 2025-26 విద్యా సంవత్స రానికి గాను బాల భారతి (విద్యార్థుల కమిటీ)ని ఎంపిక చేసి ఎన్నికలను చేపట్టారు. విద్యార్థులకు బ్యాలెట్ పేపర్స్ సహాయంతో ఓటింగ్ పై అవగా హన కల్పించారు.ఈ ఎన్నికల్లో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి సుమారు 600 మంది విద్యార్థులు 30 మంది ఆచా ర్యులు ఓటు హక్కును విని యోగించుకున్నారు.విద్యార్థి దశ నుంచే ఎన్ని కలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ఎన్నికల ను నిర్వహించామనిపాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు తెలిపారు. అనంతరం ఎన్నికల ఫలితాలను విడుదల చేయగా 8వ తరగతి హర్షవర్ధన్ గెలు పొందగా బాల భారతికి అధ్య క్షునిగా ఎంపికయ్యాడు. మిగ తా వారు సభ్యులుగా నియ మితులైనట్లు తెలిపారు. గెలు పొందిన వారికి ఆచార్యులు, ప్రధానాచార్యులు,విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## బెజగామలో ఘనంగా వన మహోత్సవ వేడుకలు




**తెలంగాణసేన** : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజగామ గ్రామంలో మంగళవారం ఘనంగా వనమహోత్సవ వేడుకలు నిర్వహించి గ్రామంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిట్కుల శివారెడ్డి మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి సర్కార్ చేపట్టిన వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ రెండు మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలని అన్నారు, పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లు దోహదపడతాయని, మొక్కలు నాటి వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సంతోష్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, అంగన్వాడీ టీచర్ సునీత, ఫీల్డ్ అసిస్టెంట్ కిష్టయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలి



**ముధోల్:08 జులై( తెలంగాణ సేన న్యూస్)** : ప్రతి ఒక్కరు మొక్కలను నాటా లని రబీంద్ర ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినా థ్ అన్నారు. మండల కేంద్రమై న ముధోల్ లోని రబీంద్ర ఉన్నత పాఠశాల ఆవరణ లో విద్యార్థులతో కలిసి ఉపా ధ్యా యులు మంగళవారం మొక్క లను నాటారు . పల్లె వన మ హోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొని మొక్కలను ఇంటి ఆవరణలో నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. చెట్లు మానవ మనుగడకు ఎంతో ముఖ్యమని తెలియజేశారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు జరుగుతుందని విద్యార్థులకు వివరించారు.

## వేల్పుల రత్నంకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ఘన సన్మానం..



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూలై08** : సామాజిక రంగానికి చేసిన విశేష సేవలకు గాను వేల్పుల రత్నంకు ప్రతిష్టాత్మక లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు లభించింది. రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ఖాసీం చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు.ఈ సందర్భంగా వేల్పుల రత్నంను పలువురు ప్రముఖులు ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో ఎ ఎం సి మాజీ డైరెక్టర్, అంబేద్కర్ కమిటీ మాజీ చైర్మన్ ఎండీ ఖలీద్ హుస్సేన్, పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్దన్, వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ బర్మావత్ రమా యాదగిరి నాయక్, పూలే కమిటీ మాజీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, బి సి ఆజాద్ రాష్ట్ర కార్యదర్శి రావుల రాజేష్, సోషల్ మీడియా కన్వీనర్, యునైటెడ్ ఫోరం ఫర్ అర్ టి ఐ జిల్లా ప్రచార కార్యదర్శి లక్ష్మణమూర్తి తులసి ఉన్నారు.ఈ సందర్భంగా వక్తలు వేల్పుల రత్నం సామాజిక సేవలను కొనియాడారు. ఆయన సేవలు సమాజానికి ఎంతో స్ఫూర్తినిచ్చా యని, భావితరాలకు మార్గదర్శకం గా నిలుస్తాయని పేర్కొన్నారు.

## నేటి సార్వత్రిక సమ్మెకు మద్దతుగా సంఘీభావ ర్యాలీ

### - యు ఎస్ పి ఎస్ సి జిల్లా కమిటీ



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 8.**: దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు .మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. సందర్భంగా యు ఎస్ పి ఎస్ సి నాయకులు మాట్లాడుతూ, రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని, పెంచిన కార్మిక పని గంటల సంఖ్యలను తగ్గించాలని బుధవారం సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యు ఎస్ పి ఎస్ సి నాయకులు ముక్కెర్ల యాదయ్య , లక్ష్మీనరసింహారెడ్డి , మెతుకు సైదులు, మైలారం సత్తయ్య , సిల్వేరు మహేష్, నర్సిరెడ్డి , పొన్నాల సత్తయ్య , టి ఏ పి ఆర్ పి ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజు , కరుణాకర్ , బాలయ్య మల్లేశం, శ్రీహరి , కృష్ణారెడ్డి , హరి శంకర్, జంగారెడ్డి , రమేష్ , వెంకటేష్, వెంకట్ రెడ్డి, శ్రీశైలం, దశరథ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు తప్పనిసారి

### - ముధోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్



**ముధోల్:08జూలై(తెలంగాణ సేన న్యూస్.)** : మండలం కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆ యా గ్రామాల్లో ఉన్న ఆలయా ల్లో సీసీ కెమెరాలు తప్పనిసా రిగా పెట్టుకోవాలని ఎస్ఐ బిట్ల పెర్సిస్ అన్నారు. మంగళవా రం మండల కేంద్రమైన ముధో ల్ లోని మహాలక్ష్మి, హను మాన్ ఆలయాలను ఉన్న సిసి కెమె రాలను పరిశీలించా రు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడు తూ సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొ న్నారు. దీంతో వీడిసి కోశాధికా రి వెంకటేష్, జనరల్ సెక్రెటరీ దశరథ్ సీసీ కెమెరా పెట్టుకో వాలని నోటీసులను అందజే శారు.

## నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం విజయ్ కుమార్ దొరికిన ?

### 2,48,000 నగదును పోలీసులకు అప్పగింత

### నిజాయితీని అభినందించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల



**నిర్మల్ :జూలై 08:తెలంగాణ సేన న్యూస్** :నిర్మల్ పట్టణంలోని ఆదర్శనగర్‌కు చెందిన విజయ్ కుమార్ అనే వ్యక్తి తన నిజాయితీతో అందరికీ ఆదర్శంగా నిలిచారు. బస్టాండ్ నుండి ఇంటికి వెళ్తున్న సమయంలో, జిల్లా కోర్టు వద్ద ఒక వ్యక్తి తన హెూండా షైన్ బైక్‌పై ప్రయాణిస్తూ అనుకోకుండా రెండు లక్షల నలభై ఎనిమిది వేల రూపాయల (2,48,000) నగదును కింద పడేసుకున్నారు. ఈ విషయాన్ని గమనించిన విజయ్ కుమార్ వెంటనే ఆ వాహనదారుడిని పలుమార్లు పిలిచినా, ఆయన పట్టించుకోకుండా ముందుకు వెళ్లిపోయారు.దదీంతో విజయ్ కుమార్ ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఈ విషయాన్ని ఇంటెలిజెన్స్ ఎస్ఐ సాయన్ రావుకు తెలియజేసి, దొరికిన నగదును అప్పగించారు. విజయ్ కుమార్ నిజాయితీని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల హర్షిస్తూ, ఆయన్ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ, "ఇలాంటి నిజాయితీ గల వ్యక్తులు సమాజానికి ఆదర్శం. సమాజంలో ప్రతి ఒక్కరూ అన్ని విషయాల్లోనూ బాధ్యతగా ప్రవర్తించాలి. ఇలాంటి వారి వల్లే మంచి విలువలు చిరస్థాయిగా నిలిచిపోతాయి" అని పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అవసరాలకు సరిపడినంత ఇసుకను అందుబాటులో ఉంచుకోవాలి

### :జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ :జూలై 08:తెలంగాణ సేన న్యూస్:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అవసరాలకు సరిపడినంత ఇసుకను అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో ఇసుక లభ్యత, వివిధ నిర్మాణాలకు ఇసుక సేకరణ, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ, భూ భారతి చట్టం, సిఎంఆర్ డెలివరీ, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే సంవత్సరం మార్చి నెల వరకు వివిధ ప్రభుత్వ నిర్మాణాలకు అవసరమగు ఇసుక అంచనా అవసరాల నివేదికలను పంపాలన్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక బజార్ లను ఏర్పాటు చేసి, ఆన్ లైన్ విధానంలో విక్రయాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఆన్ లైన్ ఇసుక విక్రయాల విధానం అమలుతో ఇసుక సేకరణలో పారదర్శకత పెరుగుతుందని అన్నారు. దీనికి సంబంధించి ఇసుక నిల్వ ఉంచుటకు తహసిల్దార్లు స్థలాలను గుర్తించాలని అన్నారు. ప్రభుత్వ నిర్మాణాలలో వినియోగించే గ్రానైట్, ఇతర మెటీరియల్ సేకరణకు జీరో పర్మిట్ విధానాన్ని అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు. జీరో పర్మిట్ అర్హత పొందేందుకు సంబంధిత గుత్తేదార్లు తప్పనిసరిగా ఎండిఎల్ లైసెన్సు పొందాలన్నారు. ఈ విధానంలో ప్రభుత్వం అనుమతించిన క్వారీల నుంచే నిర్మాణ ముడి పదార్థాలు పొందాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కొరకు అవసరమగు ఇసుకను లభ్యంగా ఉంచుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలలో ప్రత్యేకించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అవసరాల కోసం అదనపు ఇసుక రీచ్ లను గుర్తించాలని తెలిపారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ, ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని మండలాల్లో ఇసుక ధరలు నియంత్రణలో ఉంచాలన్నారు. అనంతరం భూభారతి చట్టం అమలుపై తహసీల్దారులతో సమీక్షించారు. మండలాల వారిగా భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు, పూర్తి చేసిన ఆన్ లైన్ ప్రక్రియ, జారీ చేసిన నోటీసులు, పరిష్కరించిన భూ సమస్యల వివరాలను తహసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే భూ సమస్యల దరఖాస్తుల ఆన్ లైన్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. తమ స్థాయిలో త్వరిత గతిన పరిష్కరించదగ్గ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. నోటీసుల జారీ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిష్కారం ఓటిపి, ఈ కేవైసి ప్రక్రియ చేయడం కొరకు అర్జీదారులకు ముందుగానే సమాచారం ఇవ్వాలన్నారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి వరకు పూర్తిచేసిన, మిగిలి ఉన్న సిఎంఆర్ ప్రక్రియ కు సంబంధించి వివరాలను మిల్లుల వారిగా సమీక్షించారు. సిఎంఆర్ డెలివరీ వెనుకబడి ఉన్న మిల్లర్లకు నోటీసులు జారీ చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలన్నారు. రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించాలని స్పష్టం చేశారు. మిల్లర్ల ఆస్తులను జప్తు చేసి, వేలం వేయాలని తెలిపారు. రేషన్ కార్డుల ఆమోదం ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని అన్నారు. మండలాల వారిగా రేషన్ కార్డుల ఆమోదం ప్రక్రియ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ రకాల పౌర సేవల ధృవీకరణ పత్రాల జారీలో ఆలస్యం చేయకూడదని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ దరఖాస్తులను వెంట వెంటనే పరిశీలించి, పై స్థాయికి పంపాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏడి మైన్స్, జియాలజి రవీందర్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, భూగర్భజలాల శాఖ అధికారి శ్రీనివాస బాబు, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్ , మేనేజర్ సుధాకర్, తహసిల్దార్లు, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల నూతనంగా ఫోటోలు పెట్టండి

### బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమంలో

### రెవెన్యూ అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ జూలై 8.** : ఓటర్ల పాత ఫోటోల స్థానంలో నూతనంగా ఏర్పాటు చేయాలని ,రెవెన్యూ అధికారులకు కలెక్టర్ జి వీరారెడ్డి ఆదేశించారు. మంగళవారం యాదగిరిగుట్ట జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలాలలో బూత్ లెవెల్ అధికారులకు జాతీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఫారం- 6,7,8 (కొత్త ఓటరు నమోదు, మార్పులు చేర్పులు, మరణించిన వారిని తొలగించుట) పట్ల బూత్ లెవెల్ ఆఫీసర్స్ పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఫారం 6, 7,8 ఫారం నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చున్నారు. ఓటర్ జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలు తొలగించి, ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు. పేర్లలో తప్పులను సవరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సవరించాలన్నారు. ఫారం 6 ద్వారా కొత్త ఓటర్లు నమోదు చేయాలని కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు నమోదు అయ్యేలా చూడాలని బూత్ లెవెల్ అధికారులకు సూచించారు. మరణించిన వారి పేర్లను తొలగించేందుకు నిబంధనలు పాటించి ఫారం 7 ద్వారా తొలగించాలని, మరణ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని తెలిపారు. షిఫ్టింగ్, పేరు మార్పిడిలు కొరకు ఫారం 8 వినియోగించాలన్నారు. అనంతరం జడ్ పి హెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా అని వార్డెన్, సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం తాజా కూరగాయలతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ.. మెనూ ప్రకారం రోజు రుచికరమైన ఆహారం అందిస్తున్నారా అని తెలుసుకున్నారు. నాణ్యమైన ఆహారం తీసుకుంటేనే జ్ఞాపక శక్తిని పెంచుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలని అదనపు కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.అదరపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# కేజీబీవీ ప్రత్యేక అధికారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు ఎప్పుడు..?!

### అందని న్యాయం, అలుపెరుగని ఆవేదనా..సమ్మెకు పోవాల్సిందేనా!?

వెంకగారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్
విశ్లేషణ 9848559863






**నిర్మల్:జూలై 08:తెలంగాణ సేన న్యూస్.** : తెలంగాణ రాష్ట్రంలో బాలికా విద్యకు, ముఖ్యంగా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థినుల భవిష్యత్తుకు వెలుగునిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కెజిబివి) ఎన్నో ఏళ్లుగా నిబద్ధతతో పనిచేస్తున్న కీలక సిబ్బంది సమస్యలతో సతమతమవుతున్నాయి. ఈ పాఠశాలల్లో ప్రధాన బాధ్యతలు నిర్వర్తిస్తున్న ప్రత్యేకాధికారులు (స్పెషల్ ఆఫీసర్స్) మాత్రమే కాకుండా, బోధనేతర సిబ్బంది (నాన్ టీచింగ్ స్టాఫ్) కూడా తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం దశాబ్దానికి పైగా పోరాడుతున్నారు. కనీస వేతనం, పీఆర్సీ అమలు, పే స్కేల్ వర్తింపు, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు వంటి ప్రాథమిక హక్కుల కోసం వారు చేస్తున్న ఈ నిరంతర కృషి, ప్రభుత్వ ఉదాసీన వైఖరిని స్పష్టం చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 495 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, 2024 -25 విద్య సంవత్సరానికి మరో 20 కొత్త కేజీబీవీలను ఏర్పాటు చేయగా వాటి సంఖ్య 515 కు చేరింది. అప్ గ్రేడ్ అయినవి కేజీబీవీలు దాదాపు 283 వరకు ఇంటర్మీడియట్ స్థాయికి చేరింది. 2024 లో సుమారు 1000 కి పైగా టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది ఖాళీలు ఏర్పడ్డాయి. 450 మంది టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది బదిలీ అయిన తర్వాత ఖాళీలు ఏర్పడ్డాయి. 475 కేజీబీవీ లలో సుమారు 9500 కాగా నాన్ టీచింగ్ సిబ్బంది సంఖ్య సుమారు 4750 వరకు ఉందని అంచనా ప్రకారం కేజీబీవీ ఆరో తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యను అందిస్తున్నాయి. కానీ వారి సమస్యలు పరిష్కారం మార్గానికి వెళ్లడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అయినా తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

#### బోధనేతర సిబ్బంది కీలక పాత్ర: తెరమరుగైన సేవలు

కెజిబివి పాఠశాలలు పూర్తిగా రెసిడెన్షియల్ కావడంతో, విద్యార్థినుల సంరక్షణలో బోధనేతర సిబ్బంది పాత్ర అత్యంత కీలకం. వంటవారు, వాచ్‌మెన్లు, స్వీపర్లు, ఆయాలు, కింది స్థాయి పరిపాలనా సిబ్బంది మొత్తం వంటి వారు పాఠశాలల సున్నితమైన కార్యకలాపాలను నిర్విరామంగా కొనసాగించడంలో వెన్నెముకగా నిలుస్తారు. ప్రత్యేకాధికారులు విద్యాబోధన, పరిపాలనా బాధ్యతలను చూసుకుంటే, ఈ బోధనేతర సిబ్బంది విద్యార్థినుల ఆహారం, పారిశుధ్యం, ఆరోగ్యం, భద్రత, రోజువారీ అవసరాలను తీర్చడంలో ప్రత్యక్షంగా పాలుపంచుకుంటారు. వారంలో ఏడు రోజులు, రోజులో 24 గంటలు అందుబాటులో ఉంటూ, తమ వ్యక్తిగత జీవితాలను సైతం త్యాగం చేసి వీరు పనిచేస్తుంటారు. ఇంతటి కీలకమైన సేవలు అందిస్తున్నప్పటికీ, ప్రత్యేకాధికారుల వలెనే బోధనేతర సిబ్బందికి కూడా లభిస్తున్నది కేవలం నామమాత్రపు గౌరవ వేతనం . ఈ వేతనం వారి అపారమైన శ్రమకు, అంకితభావానికి, ముఖ్యంగా పెరుగుతున్న జీవన వ్యయానికి ఏ మాత్రం సరిపోవడం లేదని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేకమంది సిబ్బంది తమ సొంత కుటుంబ అవసరాలను తీర్చుకోలేక ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు. విస్తరించిన బాధ్యతలు, రెట్టింపైన శ్రమ: అప్‌గ్రేడ్ చేసినా అందని న్యాయం కెజిబివి పాఠశాలల స్థాపన సమయంలో ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు మాత్రమే బోధన ఉండేది. ఆ తర్వాత ఈ పాఠశాలలను పదో తరగతి వరకు, 2018 నుండి ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేశారు. దీంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతంలో 200 మంది విద్యార్థులను చూసుకున్న ప్రత్యేకాధికారి ఇప్పుడు 400 మందికి పైగా విద్యార్థులను పర్యవేక్షించాల్సి వస్తోంది. అంటే, వారిపై శ్రమ రెట్టింపు అయ్యింది. ఇది కేవలం ప్రత్యేకాధికారులకే కాకుండా, వంటవారు, ఆయాలు వంటి బోధనేతర సిబ్బందిపై కూడా పని భారం రెట్టింపు అయ్యింది. విద్యార్థుల సంఖ్య, తరగతుల సంఖ్య పెరిగినప్పటికీ, అందుకు అనుగుణంగా సిబ్బంది సంఖ్యను పెంచడం గానీ, వారి వేతనాలను సవరించడం గానీ జరగలేదు. ఎంత పని ఒత్తిడి ఉన్నా, విద్యార్థుల పట్ల అంకితభావంతో పనిచేస్తున్నా, ప్రభుత్వం తమ కష్టాన్ని గుర్తించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. న్యాయమైన డిమాండ్లే, నెరవేరని హామీలు కెజిబివి సిబ్బంది (ప్రత్యేకాధికారులు మరియు బోధనేతర సిబ్బంది) ప్రధాన డిమాండ్లు దశాబ్ద కాలంగా ప్రభుత్వాల ముందు పెండింగ్‌లో ఉన్నాయి

#### కనీస వేతనం & పే స్కేల్ అమలు:

ప్రస్తుతం లభిస్తున్న గౌరవ వేతనం కనీస జీవన ప్రమాణాలకు కూడా సరిపోవడం లేదు. "సమాన పనికి సమాన వేతనం" అనే సూత్రాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే పే స్కేల్‌ను తమకూ వర్తింపజేయాలని, కనీస వేతనాన్ని నిర్దిష్టంగా నిర్ణయించాలని వారు కోరుతున్నారు.

#### పీఆర్సీ వర్తింపు:

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ కోసం పీఆర్సీని ఏర్పాటు చేసినప్పుడు, దాని సిఫార్సులను తమకూ వర్తింపజేయాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ వేతనాలు పెరిగినా, తమకు మాత్రం ఎటువంటి పెంపూ ఉండదని, ఇది తీవ్ర వివక్షకు దారి తీస్తోందని వారు వాపోతున్నారు.

#### ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం & ఉద్యోగ భద్రత:

ఇది వారి అత్యంత ముఖ్యమైన, దీర్ఘకాలిక డిమాండ్. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, అందుకు సంబంధించిన ఉద్యోగ భద్రత, పెన్షన్, గ్రాట్యుటీ, ప్రావిడెంట్ ఫండ్, ఆరోగ్య బీమా, సెలవులు, పదవీ విరమణ ప్రయోజనాలు వంటి అన్ని సౌకర్యాలను వర్తింపజేయాలని వారు కోరుతున్నారు. "ఎప్పుడు తొలగిస్తారో" అనే భయం (టర్మినేషన్) తమను మానసికంగా తీవ్రంగా వేధిస్తోందని, నిర్మల్ జిల్లాలో జరిగిన సంఘటనలు దీనికి నిదర్శనమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి తప్పులు చేసినా, షోకాజ్ నోటీసులు, మెమోలు ఇచ్చి విచారించాలి కానీ, అకస్మాత్తుగా ఉద్యోగం నుంచి తొలగించడం సరికాదని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ అభద్రతాభావంతో పనిచేయడం చాలా కష్టం అని, ఉద్యోగ భద్రత తమకు అత్యంత అవసరమని వారు నొక్కి చెబుతున్నారు.

#### పదోన్నతులు, ఇతర ప్రయోజనాలు:

ప్రభుత్వ ఉద్యోగులకు లభించే పదోన్నతి అవకాశాలు, శిక్షణలు, బదిలీ విధానాలు వంటివి తమకూ వర్తింపజేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రభుత్వాల వైఖరి: నిధుల కొరతా? విధానపరమైన సందిగ్ధతా? అంతులేని వేధింపులా?

కెజిబివి పాఠశాలలు కేంద్ర ప్రభుత్వం నిధులతో (సమగ్ర శిక్షా అభియాన్ కింద) నడుస్తున్నప్పటికీ, వాటి నిర్వహణ, సిబ్బంది నియామకం, వేతనాల బాధ్యత ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోనే ఉంటుంది. ఈ కారణంగానే, సిబ్బంది డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వమే పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి. అయితే, నిధుల లభ్యత, ఇతర ఒప్పంద ఉద్యోగుల డిమాండ్లు, విధానపరమైన చిక్కుముడులు వంటి కారణాలను చూపుతూ ప్రభుత్వం వారి డిమాండ్లను అమలు చేయడానికి జాప్యం చేస్తోందని తెలుస్తోంది. గత ప్రభుత్వాల హయాంలో కూడా ఈ సమస్యలు ఉండేవని, ప్రస్తుత ప్రభుత్వం కూడా వాటిని పరిష్కరించడానికి తగిన శ్రద్ధ చూపడం లేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు ఇచ్చిన అనేక హామీలు నెరవేరలేదని, కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయని వారు నిరాశ చెందుతున్నారు.

అంతేకాకుండా, పై అధికారులు ప్రతి చిన్న సమస్యపై ప్రత్యేకాధికారులపై, ఇతర సిబ్బందిపై ఒత్తిడి తెస్తూ, తొలగిస్తామని బెదిరింపులకు గురిచేస్తూ వేధిస్తున్నారన్న ఆరోపణలు తీవ్రమైనవి. పని ఒత్తిడి, అల్ప వేతనం, అభద్రతాభావంతో బాధపడుతున్న వారికి ఈ వేధింపులు మానసికంగా మరింత కుంగదీస్తున్నాయి. ఈ వాతావరణంలో విద్యార్థుల సంరక్షణ, విద్యా నాణ్యత ఎలా కొనసాగుతాయన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది.

#### రైతుల వలె, వారి సమస్యలకూ తక్షణ పరిష్కారం కావాలి!

కెజిబివి సిబ్బంది (ప్రత్యేకాధికారులు, బోధనేతర సిబ్బంది) చేస్తున్న సేవలు కేవలం విద్యా బోధనకే పరిమితం కాకుండా, వందల మంది బాలికల జీవితాలను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. సామాజికంగా వెనుకబడిన, పేద కుటుంబాల నుంచి వచ్చే బాలికలకు ఒక సురక్షితమైన, విద్యావంతమైన వాతావరణాన్ని కల్పించడంలో వారి పాత్ర అమోఘం. అలాంటి వారి న్యాయమైన, ప్రాథమిక డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉంది. వారికి కనీస వేతనం, పీఆర్సీ, పే స్కేల్ వర్తింపుతో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం ద్వారా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, బాలికా విద్యకు మరింత ఊతం ఇచ్చినట్లవుతుంది.

రైతుల సమస్యల పట్ల చూపిన చొరవను, సానుభూతిని ఈ %ఖ+దీఎ% సిబ్బంది పట్ల కూడా ప్రభుత్వం ప్రదర్శించాలి. వారి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY తెలుగు దినపత్రిక
బుధవారం 09 - 07 - 2025

# ఘనంగా చిటుకుల మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తెలంగాణసేన** : సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెట్టిపల్లి అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఘనంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పారుక్ జానీ,సింగం రాజు యాదవ్ ,భిక్షపతి, సల్మాన్, శ్రవణ్, సాయికుమార్, నందకుమార్, ముకుంద్ రెడ్డి,మాధవ్ రెడ్డి,పిట్ల రాజు,కృష్ణ,ప్రభుదాస్,సుధాకర్,రాజు,ప్రభాకర్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తెలంగాణసేన** : మనోహరాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా వేలాది మంది అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నడుమ జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పీసీసీ రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియడం జరిగిందన్నారు. మహిపాల్ రెడ్డి ప్రజా సేవలో ముందుండి ప్రజలకు ఏ ఆపద వచ్చినా నేనున్నా అంటూ భరోసా ఇచ్చే నాయకుడని, మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షుడు హనుమాన్ల నాగరాజు నేత, ఉప్పల ప్రవీణ్, యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ టిల్లు రెడ్డి, ఉప్పల ప్రవీణ్ కుమార్, చెర్ల భాస్కర్, బాలయ్య గారి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

## కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 8.:** భూ భారతి సమస్యల దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని, కలెక్టర్ హనుమంతరావు సూచించారు. మంగళవారం యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సు దరఖాస్తులను పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ, ప్రజల దరఖాస్తుల కు ప్రాధాన్యం ఇచ్చి పెండింగ్ లేకుండా డిస్పోజ్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ లేకుండా చొరవ చూపాలి అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పై ఎంపీడీవో తో సమీక్షిస్తూ,లబ్ధిదారులు ఇంటి నిర్మాణం పనులు మొదలు పెట్టని వారితో మాట్లాడి, ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని డబ్బులు లేకపోతే మహిళా సంఘాల ద్వారా లోన్ ఇప్పించి త్వరగా పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పురోగతిలో ఉన్న ఇండ్ల నిర్మాణపు పనులు వేగవంతంగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు.

# అక్కారం గ్రామంలో వన మహోత్సవ వేడుకలు





**తెలంగాణసేన** : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో వన మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి సువర్ణ, ఎంపీడీవో ప్రవీణ్, ఎంపీవో దయాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి పచ్చదనంతో ప్రపంచ మానవాళికి మేలు జరుగుతుందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పర్యావరణాన్ని పరిరక్షించడంతో సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండుతాయని అన్నారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి ఇంటి నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, డైరెక్టర్ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాజు యాదవ్, నాయకులు కటిక రాజు, మన్సూర్, ఎల్లం, గాడిపల్లి శ్రీనివాస్, జంగం రమేష్, జాకీ, గుండు లక్ష్మణ్, ఆశావర్కర్లు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


## పెండింగ్ స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ మరియు ప్రైవేట్ స్కూల్స్ ఫీజుల దోపిడిని నియంత్రించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం పై పిడిఎస్యు నిరసన




**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన జూలై 8 :** తెలంగాణ రాష్ట్రంలో గత 4సంవత్సరాలుగా విడుదల కానీ పెండింగ్ స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి యూనిటీ (పిడిఎస్యు) ఆధ్వర్యంలో మంగళవారం రోజున మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల గౌతం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల పేద సామాన్య విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడం లేదని ఆరోపించారు. అందాల పోటీల నిర్వహణకు, మంత్రుల ఎమ్మెల్యేల ఎంపీల జీతాలు పెంచుకోవడానికి లేని ఇబ్బంది రాష్ట్రంలోని పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన బకాయిల ఎందుకు ఇవ్వటం లేదని అన్నారు. ప్రజా పరిపాలన అంటూ లక్షలాదిమంది విద్యార్థులకు ఫీజుల బకాయితో పై చదువుల కోసం ఉద్యోగాల కై పోతున్న విద్యార్థులకు ఆయా కాలేజీల యజమాన్యాలు పూర్తి ఫీజు కట్టమని ఇబ్బంది పెడుతున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ స్కూల్స్ ఫీజుల దోపిడిని నియంత్రించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా విఫలమైందని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల ఫీజు నియంత్రణ కోసం ప్రభుత్వ జీవోను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.అనంతరండీపీరో కు వినతి పత్రం ఇచ్చారు.ఇంకా ఈ కార్యక్రమం లో లిజిల్లా ఉపాధ్యక్షులు బానోతు నదిశ్వర్, జిల్లా నాయకులు బి. రవీందర్, నరేందర్,శ్యామ్, రఫిక్, అనిల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వరకట్న వేధింపులకు కులాంతర వివాహిత బలి

## భర్త వేధింపులు చిత్ర హింసల తోనె ఉరి వేసుకున్నట్లు మృతురాలి తల్లి ఆరోపణ




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 8. :** కులాంతర వివాహము చేసుకున్న మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన భువనగిరి పట్టణంలో చోటు చేసుకుంది.మంగళవారం మధ్యాహ్నం అద్దెకు ఉంటున్న ఇంటిలో ఉరి వేసుకున్నట్లు మృతురాలి తల్లి నీరటి లక్ష్మమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వరకట్న వేధింపులే తన బిడ్డ ప్రాణాన్ని బలి కొన్నారని తల్లి విలపిస్తూ తెలిపారు. తన బిడ్డను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడు అని మృతురాలి తల్లి ఆరోపించారు. వివరాలలోనికి వెళితే మోత్కూరు పట్టణం అంబేద్కర్ నగర్ కు చెందిన నీరటి కవిత ( 33) మాల సామాజిక వర్గానికి చెందిన యువతి. గుండాల మండలం షాపురం గ్రామానికి చెందిన వంగల బాబు మాదిగ 2021లో ప్రేమ వివాహం చేసుకున్నారు అని ,అనంతరం కొంత కాలంగా హైదరాబాదులో కాపురం పెట్టి ఇటీవలనే భువనగిరి లో అద్దెకు ఉంటున్నారని తెలిపారు. పెళ్లి చేసుకున్న సంవత్సరం తర్వాత నుంచి కట్నం డబ్బుల కోసం అనునిత్యం వేధిస్తూ, చిత్రహింసలకు గురి చేసే వారిని తల్లి వివరించారు. మృతురాలి ఆత్మహత్యకు ముందు రోజు తన అక్కకు రోధిస్తూ డబ్బుల కోసం ప్రాధేయ పడిందని తెలిపారు . తన కూతురు ఉన్నత చదువు చదువుకొని ,మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్టు లెక్చరర్ గా పని చేస్తున్న సమయంలో మాయ మాటలు చెప్పి మోసగించి పెళ్లి చేసుకున్నాడని, తర్వాత తమ బిడ్డ తమ నుంచి దూరంగా ఉందని అన్నారు. డబ్బులు విషయంలో అనేకమార్లు అక్కకు ,తమ్ముళ్లకు ,తల్లికి ఫోన్ చేసేదని చివరకు శవంగా మిగిలిందని విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు .

# యోగ సింధూర్ విజయోత్సవ సభ - ఒక చారిత్రక ఘట్టం



**గచ్చిబౌలి, జూలై 8 :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని లక్ష మందికి పైగా ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన "యోగసింధూర్ %–% ఆరోగ్య భారత్ ఉద్యమం" విజయవంతంగా ముగియడంతో ఘనంగా విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సేకరించిన విరాళాలను దేశ రక్షణలో ప్రాణాలర్పించిన వీర జవాన్లు మురళీ నాయక్, బి. సంతోష్ కుమార్ కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున రెండు లక్షల రూపాయలను చెక్కుల రూపంలో అందజేశారు. మిగిలిన 1,30,070 మొత్తాన్ని నేషనల్ డిఫెన్స్ అకాడమీ విరాళంగా అందజేశారు.

**ఈ విశేష ఘనతకు వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గుర్తింపు**

ఈ ఉద్యమం లక్ష మందికి పైగా ప్రజల యోగ సాధనతో ఆరోగ్య చైతన్యాన్ని ప్రేరేపించడమే కాకుండా, దేశభక్తిని పెంపొందించడంలోనూ గొప్ప విజయాన్ని సాధించింది. దీన్ని గుర్తించి వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు డాక్టర్ యోగ నారాయణకి, కమిటీ అధ్యక్షులు కె. శివ దుర్గాప్రసాద్ గారికి వరల్డ్ రికార్డు సర్టిఫికెట్లు అందజేశారు. వాటిని శ్రీ కృష్ణమూర్తి, విజయలక్ష్మి దంపతుల చేతుల మీదుగా అందించడం ఈ వేడుకకు ప్రత్యేకతను చేకూర్చింది.

# పౌష్టిక ఆహారం తీసులోవాలి

**ఆదిలాబాద్ జిల్లా జూలై 08( తెలంగాణ సేన న్యూస్) :** ప్రాథమిక ఉన్నత పాఠశాల గిర్నూరు గ్రామంలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో నిర్వహించారు దీనిలో భాగంగా ఐసిడిఎస్ ఎకనామికల్ కోఆర్డినేటర్ నిఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చదివే పిల్లలందరూ తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని, ఆకుకూరలు, కూరగాయలు గుడ్లు తినాలని సూచించారు. పౌష్టికాహారం సమతుల్యత ఉంటేనే విద్యార్థుల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్, క్లస్టర్ రిసోర్స్ కొమ్ము రవికుమార్, ఉపాధ్యాయులు అనిత, సంఘమిత్ర, మల్లేశం, విద్యార్థులు పాల్గొన్నారు

# అవకాశం ఇస్తే ప్రజలకు మరింత సేవ చేస్తా



**ముధోల్:08జూలై(తెలంగాణ సేన న్యూస్.) :** ప్రజల నిర్ణయం మేరకు ఎన్నిక ల్లో పోటీ చేస్తానని మాజీ స ర్పంచ్, నాయకులు బోయిడి అనిల్ అన్నారు. మండల కేం ద్రమైన ముధోల్ లో మంగళవా రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. గత 30 సంవత్సరాలు గా రాజకీయంలో ఉంటూ ప్రజాసేవ చేశానన్నారు.ముధో ల్ సర్పంచ్ గా పోటీ చేసి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ స్థాయిలో పంచాయతీ నిధులతో గ్రామంలోని అంతర్గ త సిసి రోడ్లు డ్రైనేజీలు, తాగు నీటి కోసం ప్రధాన కూడళ్ల వద్ద బోర్ మోటార్లను వేయించడం జరిగిందన్నారు. పంచాయతీ నిధులను గ్రామ అభివృద్ధి చే శానని ఎలాంటి దుర్వినియో గం చేయకుండా సమస్యలను పరిష్కరించానన్నారు. రాజకీ య పార్టీల్లో లేనని కుల మతా ల బేధాలు లేకుండా పాలన సాగించానన్నారు. మండల కేంద్రంలో సుమారు 11 వేల ఓట్లు ఉన్నాయన్నారు. రాజకీ య నాయకులు గమనించి మండల కేంద్రానికి చెందిన నాయకులకు జడ్పిటిసి టికెట్ ను ఇవ్వాలని డిమాండ్ చేశా రు. ఏ పార్టీలో పోటీ చేయాల నేది గ్రామస్తుల మేరకు చర్చిం చి నిర్ణయం తీసుకుంటానని అన్నారు

# సీసీ రోడ్డు బురదమయం

## ఇబ్బందుల్లో విట్టోలి గ్రామస్తులు





**ముధోల్: 08జూలై :తెలంగాణ సేన న్యూస్.:** మండలంలోని విట్టోలి గ్రామం లో బస్టాండ్ నుండి ప్రధాన రహదారి సీసీ రోడ్డుపై బురద మయంగా ఏర్పడింది. కురిసిన చిన్నపాటి వర్షానికి రోడ్డు దుస్థి తి అద్వానంగా మారింది. దీం తో ప్రతిరోజు ద్విచక్ర వాహన దారులు, గ్రామ ప్రజలకు నడ వాలంటే నరకయాతన ఏర్ప డుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా గ్రా మంలోని కాలనీల్లో మురికి కాలువలలో పిచ్చి మొక్కలు, చెత్త పేరుకుపోవడంతో ఇబ్బం దులకు గురవుతున్నారు. వర్షా కాలం రోగాల బారిన పడి అవ కాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పం దించి సీ సీ రోడ్డు,మురికి కాలు వలను శుభ్రం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బోథ్ ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ జిల్లా జులై 08 (తెలంగాణ సేన న్యూస్):–** ఆదిలాబాద్ జిల్లా బోథ్ ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రి లో పలు రికార్డులు పరిశీలించి సిబ్బంది సమయ పాలన పాటించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.నిర్మాణం లో ఉన్న ఆసుపత్రి భవనాన్ని పరిశీలించి సదరు గుత్తేదరుతో మాట్లాడి తొందరగా పనులు పూర్తి చేయాలనీ అదేషించారు.అనంతరం ఆసుపత్రి లోని రోగులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి డాక్టర్ ఆదేశించారుఅనంతరం ల్యాబ్ ను సందర్శించి సీజనల్ వ్యాధులు వర్ష కాలం వస్తాయని ల్యాబ్ సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని, సమయ పాలన పాటించాలని మూడు షిఫ్ట్ లుగా విధులు నిర్వహించాలని అదేషించారు, బయోమెట్రిక్ విధానం అమర్చాలామి సూచించారు,అంతే కాకుండా ఇంకా నూతన ల్యాబ్,బ్లడ్ బ్యాంకు సోకార్యం కోసం, ఇతర సౌకర్యాలు కల్పన కోసం7కోట్ల నిధులు కేటాయించామని వాటికి త్వరలోనే టెండర్ లు పిలుస్తామని అన్నారుముఖ్యంగా గిరిజనులు ఉండే ప్రాంతం కావున వైద్యులు అప్రమత్తం గా ఉండాలని,మరియు వార్డులో బయట సీసీ కెమెరాలు అమర్చాలని స్థానిక ఏస్ఐ కి సూచించారు.ఈ కార్యక్రమం లో బోథ్ మార్కెట్ కమిటీ చేర్మెన్ బొడ్డు గంగారెడ్డి,ఆత్మ కమిటీ చేర్మెన్ గొర్ల రాజు యాదవ్,కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించిన 31 సంవత్సరాలు .గడుస్తున్న మరియు మంద కృష్ణ మాదిగలిపుట్టినరోజు శుభాకాంక్షలు





**తెలంగాణ సేన న్యూస్** :అంబర్పేట్ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి నేటితో 31 సంవత్సరాలు గడుస్తున్న తరుణంలో గ్రామ గ్రామాన బస్తీ బస్తీలో మాదిగల అస్తిత్వం అయినటువంటి ఎమ్మార్పీఎస్ జెండాను నిర్మించడంలో భాగంగా హైదరాబాద్ అంబర్పేట్ డి కాలనీ లో మందకృష్ణ మాదిగ ఇంటి సమీపంలో ఎమ్మెస్,ఎఫ్ నాయకులు రఘువరన్ మాదిగ నూతనంగా ఏర్పాటు చేసినటువంటి జెండాను పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగరవేయడం జరిగింది.మరియు అనంతరం మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా స్థానికులకు ఉచిత ఆహారాన్ని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఎడవల్లి యాదయ్య మాదిగ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెస్,ఎఫ్ నాయకులు రఘువరన్ మాదిగ జాతీయ నాయకులు ఎడవల్లి యాదయ్య మాదిగ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేత కేటీఆర్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ మంత్రి సీతక్క



**ములుగు తెలంగాణ సేన**

– కేటీఆర్ నాతో పెట్టుకుంటే సర్వనాశనం అవుతావు.. నువ్వు మనిషివే అయితే నియోజకవర్గంలో ఏం జరిగిందో నిజాలు తెలసుకొని మాట్లాడు. ముఖ్యమంత్రిని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతావా..? ములుగులో ప్రజాపాలన, ఇందిరమ్మ పాలన సాగుతోంది.. ఎలాంటి ఇబ్బందులూ, నిర్బంధాలు ఇక్కడ లేవు..కేటీఆర్ దొర అహంకారం తగ్గించుకో.. నీకు కుల, ధన బలం ఉండొచ్చు. నాకు నియోజకవర్గ ప్రజల బలేముంది. ములుగు నియోజకవర్గంలో జరుగుతున్న అభివ%–%ద్ధిని చూసి బీఆర్ఎస్ వాళ్లు ఓర్వలేకపోతున్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని, సీతక్కపై ఉన్న అభిమానం దెబ్బతీసి అభివృద్ధికి ఆటంక పరచాలని చూస్తున్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలు, నెరవేర్చిన హామీలు, ఇచ్చిన ఇండ్లు ఎన్నో లెక్క చూసుకొని రా.. సవాల్ విసుతున్నా.. కేటీఆర్ మిడుతల దండుతో ములుగుపై పడ్డారు. ఓడిపోయిన నాయకులు ములుగు వచ్చి డ్రామాలు చేస్తున్నారు. కనీసం చనిపోయిన వారి ఇంటికి వెళ్లి పరామర్శించని వారు రోడ్లపై డ్రామాలు చేస్తారా? పోలీసులు శాంతియుత ధర్నాకు అనుమతిస్తే కన్వాయ్ ని అడ్డుకోవాలని కుట్ర చేశారు.

– కేటీఆర్ నువ్వు నిజంగా మనిషివే అయితే, నీ మనస్సుతో ఆలోచిస్తే, అబద్దాల పునాదులపై నీ పార్టీ పుట్టక పోతే ములుగు నియోజకవర్గంలో ఏం జరిగిందో తెలుసుకో ముందు.. జూలై 6 వరకు మీ బీఆర్ఎస్ కార్యకర్తలపై పెట్టిన కేసులు ఎన్ని, మీ పాలనలో మా కార్యకర్తలపై పెట్టిన కేసులు ఎన్ని చెప్పు. సవాల్ చేస్తున్నా.. మా కార్యకర్తలపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి హింసించారు. దుబాయ్ వేదికగా మీ సోషల్ మీడియాలో అబద్ధాలు ప్రచారం చేయిస్తున్నావ్.. ట్విట్టర్ ద్వార అబద్దాలు పెట్టడం మానెయ్.. నిజాలు మాట్లాడు. ములుగు నియోజకవర్గంలో సీడ్ తో నష్టపోయిన 950మందికి కంపెనీల ప్రతినిధులతో నిధులు ఇప్పించేందుకు మంత్రి తుమ్మల, తాను వెళ్తుంటే అడ్డుకోవాలని చూస్తారా.. పదేళ్లలో మీరు ఎందరికి ఇండ్లు ఇచ్చారు.. రాష్ట్రంలో మీ నాయకులు ఇబ్బందులు పెడుతున్నారని ఎంతో మంది చనిపోయారు. బుట్టాయిగూడెం, చల్వాయిలో చనిపోయిన వారు ఎందుకు చనిపోయారో ముందు కారణాలు తెలుసుకోండి.. మ%–%తులను పరామర్శించని మీరు, మీ నాయకులు రోడ్లమీదికి వచ్చి డ్రామాలు చేస్తారా?– పోలీసు డిపార్ట్మెంట్ లో 90శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలే ఉన్నారు. వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా బెదిరిస్తారా?

సిరిసిల్లలో ఇసుక లారీలతో తొక్కించి చంపిది ఎవరు..? మీ పాలనలో అడ్వకేట్లను చంపింది ఎవరు.? ప్రజలను పొట్టన పెట్టుకుంది ఎవరు.. ఉద్యమ కాలంలో కిరోసిన్ పోసుకొని అగ్గిపెట్ట దొరకని వారు డ్రామాలు చేస్తారా? 1200ల మంది త్యాగాల పునాదుల మీద పదవులు అనుభవించి అందలమెక్కారు. అధికారం కోల్పోయినాక చనిపోయిన వారిని ఆసరాగా చేసుకుంటున్నారు.

ముఖ్యంమత్రిని పట్టుకొని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నవ్. తెలంగాణ పేరుతో త్యాగాల మీద పదవులు పొందిన వారు ప్రజలకు ఏం చేసినవ్.. ప్రజలను ఆత్మహ్యాతలకు ప్రోత్సహిస్తారా? దుర్మార్గపు రాజకీయాలు చేస్తూ రెచ్చగొడుతున్నారు. రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు.. మీ పాలనలో బీఆర్ఎస్ నాయకులు వేదిస్తే చనిపోయిన వారు ఎందరో. మేము ఎవరినీ అరెస్ట్ చేసి జైలుకు పంపలేదు. ఆదివాసీ గొంతులను నొక్కాలని చూస్తున్నారు. 70ఏళ్ల చరిత్రలో పంచాయతీరాజ్ శాఖకు ఒక కోయ ఆడబిడ్డ మంత్రిగా ఉంటే అక్కసు వెళ్లగక్కుతున్నారు. నాకు ఒక్క అవకాశం వస్తే ఓర్చుకోలేవా కేటీఆర్ నియోజకవర్గంలో నాపై పోటీ చేసిన ప్రతిపక్ష నాయకురాలిని సర్పంచ్ ను చేసింది నేను. పదవుల కోసం ఇతర పార్టీ వైపు పోయిన వారు కూడా మాట్లాడుతున్నారు. నాపై కేటీఆర్ కు ఎందుకు ఇంత కక్ష.. నియోజకవర్గంలో దందాలు ఉండొద్దని పాలన చేస్తున్నాం. ఎర్రమట్టి క్వారీలు, ఇసుక దందాలతో కోట్లు గడించింది మీరు. ప్రస్తుతం నియోజకవర్గంలో 4మాత్రమే క్వారీలు నడుస్తున్నాయి.. పిస్తోలు తో రియల్ వ్యాపారులు దందాలుచేస్తున్నారు.. ములుగుది ఉద్యమాల చరిత్ర. సమ్మక్క సారలమ్మ, అడవులు, ప్రత్యేక హెరిటేజ్, ఘనమైన చరిత్ర కలిగి ఉంది. ఎన్నికల కోసమే డ్రామాలు.. ఓట్ల డ్రామాలు మాత్రమే.. తప్పులు ఉంటే నిజాయితీ గా మాట్లాడండి.. టూరిజం, రోడ్లు, డిపో, బస్టాండ్ ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం.. ప్రజా హితం కోసం చేస్తున్నం. ప్రజా రాజ్యం, ఇందిరమ్మ రాజ్యం.. ముఖ్యమంత్రి మనవడికి రామప్ప గుర్తుగా రుద్రదేవ్ అని పేరు పెట్టారు. నియోజకవర్గంలో 60వేల అప్లికేషన్లు వస్తే 20వేలు నిజమైన లబ్ధిదారులుగా గుర్తించారు అధికారులు. వచ్చినవి 3500లు, మరో 1500 ఐటీడీఏ ద్వారా వచ్చాయి. మంత్రి పొంగులేటి మరో వెయ్యి. మొత్తం 6వేల ఇండ్లు ఇస్తున్నాం. అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.. ప్రజలు ఆలోచించాలి. బీఆర్ఎస్ మాయలో పడొద్దు.. కావాలని పోలీసు రాజ్యం అంటున్నారు.. టార్గెట్ చేసి పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నరు.. కేటీఆర్ నువ్వు మనిషివే అయితే వాస్తవాలు, నిజాలు మాట్లాడు.. గొడవలకు కాదు.. సమస్య పరిష్కారానికి కృషి చేయండి.. చిల్లర రాజకీయాలు మాట్లాడొద్దు. నీ చెల్లినే నీమీద మన్ను పోస్తోంది.. నాతో పెట్టుకుంటే సర్వనాశనం అవుతారు. నేను ఒక్క దాన్నే, కుల, దన బలం లేదు.. ములుగు ప్రజలే నా బలం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీల ఆశీస్సులు నాకు ఉన్నాయి. నియోజకవర్గ అభివృద్ధి కి సహకరించండి..మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బీఎస్ఎన్ఎల్ నుంచి 4జీ సేవలు




ప్రస్తుతం దేశంలో 5జీ సేవలు విస్తరిస్తున్న విషయం తెలిసిందే. దేశంలో ప్రధాన టెలికం కంపెనీలన్నీ 5జీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాయి. ఈ క్రమంలోనే ప్రముఖ ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నాయి. ఆగస్టు నాటికి దేశంలో 4జీ సేవలను తీసుకొచ్చేందుకు బీఎస్ఎన్ఎల్ సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగానే తాజాగా 4జీ సేవలకు సంబంధించిన ప్లాన్స్‌ను కంపెనీ ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో వివరాలను వెల్లడించారు. ఇంతకీ %దీూచీూ% అందిస్తోన్న ప్లాన్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

రూ. 2,399 ప్లాన్..

ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 395 రోజుల వ్యాలిడిటీ లభిస్తోంది. ఈ ప్లాన్‌తో ప్రతి రోజూ 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. వీటితో పాటు ప్రతీ రోజూ 2 జీబీ డేటా పొందొచ్చు.

రూ. 1,999 ప్లాన్..

ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 365 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. మొత్తం 600 జీబీ డేటా లభిస్తుంది. రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు.

రూ. 997 ప్లాన్..

రూ. 997 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 160 రోజుల వ్యాలిడిటీ పొందొచ్చు. ప్రతీరోజూ 2 జీబీ డేటా లభిస్తుంది. అలాగే రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు.

రూ. 599 ప్లాన్..

రూ. 599 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే రూ. 84 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు. ప్రతీ రోజూ 3 జీబీ డేటా లభిస్తుంది.

రూ. 347 ప్లాన్..

ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 54 రోజుల వ్యాలిడిటీ పొందొచ్చు. ప్రతీరోజూ 2 జీబీ డేటా పొందొచ్చు. రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు ఉచితం. ఇందులో అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు.

రూ. 199 ప్లాన్..

రూ. 199తో రీఛార్జ్ చేసుకుంటే 30 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. అలాగే ప్రతీ రోజూ 2 బీబీ లభిస్తుంది.

రూ. 153 ప్లాన్..

ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 26 రోజుల వ్యాలిడిటీ వస్తుంది. మొత్తం 26జీబీ డేటా, 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు, అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు.

రూ. 118 ప్లాన్..

రూ. 118 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 20 రోజుల వ్యాలిడిటీ పొందొచ్చు. 10 జీబీ డేటా లభిస్తుంది. అలాగే 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు.

# విద్యుత్ వినియోగదారులకు గుడ్ న్యూస్.. క్యూఆర్ కోడ్‌తో బిల్ చెల్లింపు

మొన్నటి వరకు కరెంట్ బిల్లు చెల్లించాలంటే కరెంట్ ఆఫీస్‌కు వెళ్లి లైన్‌లో నిలబడే పరిస్థితి ఉండేది. అయితే ఎప్పుడైతే యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చాయో అప్పటి నుంచి కరెంట్ బిల్లుల చెల్లింపులు సింపుల్‌గా మారాయి.దఒక క్లిక్‌తో కరెంట్ బిల్లులు చెల్లించే అవకాశం లభించింది. అయితే తాజాగా ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయంతో ఈ సేవలకు అంతరం ఏర్పడింది. థర్డ్ పార్టీ జోక్యాన్ని తగ్గించాలే ఉద్దేశంతో ఫేన్‌పో, పేటీఎమ్ వంటి యాప్‌ల ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపులు కుదరవని ఆర్‌బీఐ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇప్పటి వరకు యాప్స్ ద్వారా పేమెంట్ చేస్తున్న వారు ఆందోళన పడే పరిస్థితి వచ్చింది. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు టీజీఎస్‌పీడీసీఎల్ కీలక నిర్ణయం తీసుకుంది. వినియోగదారులు సింపుల్‌గో ఫోన్‌లోనే బిల్ పేమెంట్ చేసేలా చర్యలు తీసుకుంటోంది.



ఇప్పటికే టీఎస్‌పీడీసీఎల్ యాప్ ద్వారా కరెంట్ బిల్లులు చెల్లించే అవకావం కల్పించింది. అయితే ఇది కాస్త ఇబ్బందితో కూడుకున్న అంశం. కాబట్టి పేమెంట్స్‌ను మరింత సులభతరం చేసే ఉద్దేశంతో కరెంటు బిల్లులపైనే క్యూఆర్ కోడ్ ముద్రించే దిశగా టీజీఎస్‌పీడీసీఎల్ అడుగులు వేస్తోంది. దీంతో మీ కరెంట్ బిల్లుపై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి బిల్లును సులభంగా పే చేయొచ్చు. ఏ నెలకు ఆ నెల బిల్‌పై ఉండే క్యూఆర్ కోడ్ అప్డేడ్ అవుతుంది. ఈ విధానాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఇప్పటికే మట్టేవాడ ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసర్ (ఈఆర్ఓ) వరంగల్, భూపాలపల్లిలో అమలు చేస్తున్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లోనూ ఈ సేవలను తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్యూఆర్ కోడ్ సహాయంతో ఫోన్‌లోని యూపీఐ యాప్స్‌తో స్కాన్ చేసి సులభంగా పే చేసుకోవచ్చు. దీంతో థార్డ్ పార్టీ యాప్‌లు వసూలు చేసే ఛార్జీలను కూడా తప్పించుకోవచ్చు.

# మార్కెట్ లో కల్తీ పండ్లు, కూరగాయలను ఇలా గుర్తించండి..?



ప్రస్తుతం మార్కెట్‌లో కల్తీ లేకుండా ఏదైనా లభించడం చాలా కష్టంగా మారింది. పండ్లు, కూరగాయల్లో కూడా కల్తీ మొదలైంది. మార్కెట్‌లో లభించే పండ్లు, కూరగాయలను పండించడానికి.. వాటిని చాలా రోజులు తాజాగా ఉంచడానికి వివిధ రకాల రసాయనాలను ఉపయోగిస్తారు. ఈ రసాయనాలు నిండిన కూరగాయలు రుచిగా ఉండవు. అలాగే ఆరోగ్యానికి కూడా మంచివి కావు. అయితే కూరగాయలు కొనుగోలు చేసేటప్పుడు అవి స్వచ్ఛమైనవా..? కాదా .? ఎలా గుర్తించడానికి ఈ చిట్కాలు పాటించండి.

మచ్చలు ఉన్న కూరగాయలను కొనవద్దు....

కూరగాయలను పండించడానికి వాటిని చాలా రోజులు తాజాగా ఉంచడానికి వివిధ రకాల రసాయనాలను ఉపయోగిస్తారు. కూరగాయలు పండించడానికి రసాయనాలు వాడితే వాటిపై కొన్ని మరకలు పడతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అందువల్ల, మచ్చలు ఉన్న కూరగాయలను కొనడం మానుకోవాలి.

పండ్లను గోరుతో గిల్లడం...

కూరగాయ లోపలోకి మీ గోళ్లను తేలికగా గుచ్చండి. కూరగాయలు తాజాగా ఉంటే, గోరు సులభంగా లోపలికి వెళుతుంది. అయితే కూరగాయలు పాతవి లేదా రసాయనంతో నిండి ఉంటే గోరు లోపలికి వెళ్లదు.

వాసన ద్వారా....

తాజా, స్వచ్ఛమైన కూరగాయలను గుర్తించడానికి ఉత్తమ మార్గం వాసన. సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలు, పండ్ల వాసన బలంగా ఉంటుంది. రసాయనాలు కలిగిన పండ్లు, కూరగాయల వాసన భిన్నంగా లేదా వాసన లేకుండా ఉంటాయి.

ఇలా కూరగాయల రంగును....

కూరగాయలు తాజాగా కనిపించేందుకు మార్కెట్‌లో వస్తున్న కూరగాయలకు పారాఫిన్ హైడ్రోకార్బన్ రసాయనాలు కలిపి కల్తీ రంగులు వేస్తున్నారు. కూరగాయలు లేదా పండ్లలో కృత్రిమ రంగును గుర్తించడానికి, కాటన్ గుడ్డను కొద్దిగా తేమ చేసి, కూరగాయలు, పండ్లపై రుద్దండి. కూరగాయలు, పండ్లలో కల్తీ రంగు ఉంటే ఆ గుడ్డకు అంటుకుంటుంది. ఈ కథనం ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా మాత్రమే ఇచ్చినది. ఆరోగ్య సమస్యల నివారణకు సంబంధిత వైద్య నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం.

## రోజూ రెండు వేప ఆకులను తీసుకుంటే

# ఈ వ్యాధులు పేరు లేకుండా పోతాయి!

వేప ఆకుల ప్రయోజనాలు: వేప చాలా ఆరోగ్యకరమైనది మరియు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే రసాయనాలను కలిగి ఉంటుంది. అంతేకాకుండా, వేప ఆకులను నమలడం ద్వారా జీర్ణవ్యవస్థలోని బ్యాక్టీరియాను నయం చేయగల సామర్థ్యం ఉంది, వేప ఆకులను 1 నెల పాటు నమలడం వల్ల శరీరంలో ఎలాంటి మార్పులు సంభవిస్తాయో వివరంగా చూద్దాం.

**రక్తం శుద్ధి అవుతుంది.....**

వేప ఆకులుఇది యాంటీమైక్రోబయల్ మరియు రక్తాన్ని శుద్ధి చేసే లక్షణాలను కలిగి ఉంది, ఇది దాదాపు 140 క్రియాశీల సమ్మేళనాలను కలిగి ఉంటుంది మరియు శరీరంలోని రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది.

**చర్మ కాంతిని పెంచుతుంది :**

వేప ఆకులను నమలడం వల్ల చర్మం మెరుస్తుంది. వేప ఆకుల్లో డిటాక్సిఫైయింగ్ గుణాలు ఉన్నాయి. ఇది చర్మానికి కొత్త మెరుపును ఇస్తుంది, ఇది రక్తాన్ని శుద్ధి చేస్తుంది, దాని ప్రభావం చర్మంపై కనిపిస్తుంది.

**రోగ నిరోధక శక్తిని పెంచుతుంది :**

వేప ఆకులను నమలడం వల్ల శరీరంలోని బలహీనమైన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఈ పండులో రెండు వెల్లుల్లి రెబ్బలు మిక్స్ చేసి మధ్యాహ్నం పూట తింటే బ్లడ్ షుగర్ మామూలే!

**సంక్రమణ ప్రమాదాన్ని తగ్గిస్తుంది:**

వేప ఆకులుయాంటీ బాక్టీరియల్మరియు యాంటీవైరల్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇది ఇన్ఫెక్షన్ నుండి శరీరాన్ని రక్షిస్తుంది.

**బరువు తగ్గడం :**

వేప ఆకులను నిరంతరం నమలడం వల్ల శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగించడం ద్వారా ఇది నిర్విషీకరణ గుణాలను కలిగి ఉండి త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

**బ్లడ్ షుగర్ నియంత్రణ:**

వేప ఆకులను చాలా రోజుల పాటు నమలడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని చాలా వరకు నియంత్రిస్తుంది.



**తినడానికి సరైన మార్గం:**

ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడానికి ప్రయత్నించండి.

# యూరిక్ యాసిడ్ ప్యూరిన్ ను తొలగించే తమలపాకు!



తమలపాకులను ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తారనే విషయం తెలిసిందే. తమలపాకులో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. తమలపాకులను పూజలో, అనేక వ్యాధులను నయం చేయడానికి ఉపయోగిస్తారు. తమలపాకు యూరిక్ యాసిడ్ రోగులకు కూడా మేలు చేస్తుంది. తమలపాకుతో యూరిక్ యాసిడ్ సమస్యను గణనీయంగా నియంత్రించవచ్చు. యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్న రోగి తమలపాకును ఎలా ఉపయోగించాలో, దాని వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం?

**యూరిక్ యాసిడ్‌లో తమలపాకును ఎలా ఉపయోగించాలి?**

యూరిక్ యాసిడ్ రోగులు తమలపాకులను మరిగించి తాగవచ్చు. దీని కోసం, సుమారు 2 కప్పుల నీటిని తీసుకుని, అందులో 2-4 తాజా తమలపాకులను జోడించండి. ఇప్పుడు దీన్ని మరిగించి, నీరు సగం కాగానే వడగట్టి తాగాలి.

కావాలంటే తమలపాకులను మెత్తగా నూరి దాని రసం తీసి అరకప్పు గోరువెచ్చని నీటిలో కలుపుకుని తాగాలి. దీని వల్ల మీరు చాలా ప్రయోజనం పొందుతారు. అలాగే తమలపాకులను కడిగి తమలపాకులాగా నమిలి తినవచ్చు. దీనితో, ఆకులోని రసం శరీరంలోకి ప్రవేశిస్తుంది.

**తమలపాకులు తినడం వల్ల కలిగే లాభాలు?**

యూరిక్ యాసిడ్‌ను నియంత్రించండి- మీ కిడ్నీలను మెరుగుపరిచే మూలకాలు తమలపాకులలో కనిపిస్తాయి. ఇది మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. శరీరం నుండి యూరిక్ ఆమ్లాన్ని తొలగిస్తుంది. ఇవి సహజ మూత్రవిసర్జనగా పనిచేస్తాయి, ఇవి మూత్రం ద్వారా శరీరంలో పేరుకుపోయిన యూరిక్ యాసిడ్‌ను కూడా తొలగిస్తాయి.

వాపును తగ్గిస్తుంది - తమలపాకులు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. తమలపాకులలో పాలీఫెనాల్స్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉండే అనేక బయోయాక్టివ్ కాంపౌండ్స్ ఉంటాయి. దీంతో వాపు సమస్య తగ్గుతుంది. శరీరంలో మంట పెరగడం వల్ల, యూరిక్ యాసిడ్ పెరిగే ప్రమాదం కూడా పెరుగుతుంది. తమలపాకుతో కీళ్లనొప్పులు కూడా తగ్గుతాయి.


విటమిన్ ఎ, సి సమృద్ధిగా - విటమిన్ ఎ, విటమిన్ సి తమలపాకులలో లభిస్తాయి. ఇది కాకుండా, యాంటీ ఆక్సిడెంట్లు తమలపాకులలో కూడా కనిపిస్తాయి, ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి చర్మాన్ని రక్షించడంలో సహాయపడతాయి. తమలపాకులను తీసుకోవడం వల్ల శరీర కణాలకు నష్టం జరగకుండా చేస్తుంది. యూరిక్ యాసిడ్ తగ్గిస్తుంది.

జీర్ణక్రియ, జీవక్రియను బలపరుస్తుంది - తమలపాకులను ముఖ్యంగా జీర్ణక్రియను మెరుగుపరచడానికి, జీవక్రియను వేగవంతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఆహారం శరీరానికి సరిగ్గా శోషించబడుతుంది. ఈ లక్షణాలన్నీ యూరిక్ యాసిడ్ నియంత్రణలో కూడా సహాయపడతాయి.

## కిడ్నీ సమస్య ఉన్నవాళ్లు

# ఈ ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి..

కిడ్నీలు మన శరీరంలో ఎంతో ముఖ్యమైన అవయవం. ఇవి రక్తంలోంచి వ్యర్థాలను, విషతుల్యాలను వడపోస్తాయి. మూత్రం రూపంలో వ్యర్థాలను, టాక్సిన్స్‌ను బయటకు వెళ్లగొడతాయి.దఅంతేకాదు, మన శరీరంలో యాసిడ్స్, బేస్‌లను స్థాయిలను నియంత్రిస్తాయి. ఇవి రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతాయి. ఎర్రరక్త కణాల ఉత్తత్తిని పెంచే హార్మోన్లనూ కిడ్నీలు తయారు చేస్తాయి. ఎముకలు బలంగా ఉండేలా సహాయపడతాయి. వాటిని సంరక్షించుకోవాలి.




కానీ ఏదో రకంగా కిడ్నీ సమస్యలు వచ్చినప్పుడు కొన్ని ఆహార పదార్థాలు అస్సలు తినొద్దు. వాటిలో సోడియం అధికంగా ఉండే ఆహారాలు, ప్రాసెస్ చేసిన మాంసాలు, కార్బోనేటేడ్ పానీయాలు, అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాలు తీసుకోకూడదు. అరటిపండు- అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. కాబట్టి కిడ్నీ రోగులు దీనికి దూరంగా ఉండాలి. కెఫిన్- ఇది కాకుండా కిడ్నీ రోగులు కూడా కెఫిన్‌కు దూరంగా ఉండాలి. శరీరంలో కెఫిన్ ఎక్కువగా ఉండటం వల్ల డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. దీని వల్ల అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. రక్తపోటు పెరిగినప్పుడు, మూత్రపిండాలపై ఒత్తిడి పడుతుంది. అధిక ప్రోటీన్ ఆహారం వాస్తవానికి ప్రోటీన్ మన ఆరోగ్యానికి ముఖ్యమైనది, కానీ అది చాలా ఎక్కువ మన మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. ప్రోటీన్లు ఎక్కువగా తినడం వల్ల కిడ్నీపై ఒత్తిడి పడుతుంది. పప్పులు , ఇతర అధిక ప్రోటీన్ల ఆహారాలను పరిమిత పరిమాణంలో మాత్రమే తినండి. ఊరగాయలు- కిడ్నీ రోగులు పొరపాటున కూడా పచ్చళ్లు తినకూడదు. ఊరగాయలలో సోడియం ఎక్కువగా ఉంటుంది, ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. మీరు కిడ్నీ వ్యాధిగ్రస్తులైతే, ఈ అలవాటను మాత్రం నివారించండి.

## భూమిని తాకనున్న భారీ ఉల్క..

# యుగాంతమే అంటున్న ఇస్రో

ఓ భారీ ఉల్క భూమిని తాకనుంది. అదే జరిగితే యుగాంతమే అని ఇస్రో చీఫ్ సోమనాథన్ అంటున్నారు. 2029 ఏప్రిల్ 13న ఒకసారి.. ఆ తర్వాత 2036లో మరోసారి అతి భారీ ఉల్క భూమిని తాకనుందట. ఈ రెండింటిలో ఏది సంభవించినా యుగాంతం జరిగే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. సైబీరియాలోని తుంగుస్కా ప్రాంతంలో 1908లో ఓసారి భారీ ఉల్క పడింది. ఆ సమయంలో 2,200 చదరపు అడుగుల అడవి మొత్తం అంతరించిపోయింది. 8 కోట్ల వృక్షాలు కుప్పకూలిపోయాయి. 2029, 2036లో పడబోయే ఉల్క సైజు 370 మీటర్లు ఉంటుందట. ఉల్క సైజు 10 కిలోమీటర్లు కానీ లేదా అంత కంటే ఎక్కువ సైజు ఉన్నవి భూమికి తాకితే యుగాంతం జరిగే అవకాశాలు చాలా ఎక్కువట. ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్పేస్ కేంద్రాలు ఇలాంటి ఉల్కల నుంచి భూగ్రహాన్ని కాపాడేందుకు పరిశోధనలు చేపడుతున్నాయి. వీటికి ఇస్రో కూడా తన వంతు సాయం చేస్తోంది. ఇలాంటి ఉల్కలు భూమిని తగలడం అరుదైనప్పటికీ విధ్వంసం మాత్రం ఘోరంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఇలాంటి ఉల్కలను ముందే పసిగట్టే టెక్నాలజీని రూపొందిస్తున్నారు.



# పొట్ట రాకూడదా? పొట్టు తియ్యద్దు మరి!

పొట్టు తీయని ధాన్యాల (హొల్ గ్రేయిన్స్)లో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయన్నది తెలిసిందే. ఈ పొట్టు కారణంగానే అవి చాలా నెమ్మదిగా జీర్ణమవుతుంటాయి. అందుకే వాటిల్లోంచి వచ్చే కార్బోహైడ్రేట్లు రక్తంలో నెమ్మదిగా కలుస్తుంటాయి. ఫలితంగా ఒంట్లోకి విడుదలయ్యే చక్కెర మోతాదులూ ఆలస్యమవుతాయి. పొట్టుతీయని వరి విషయంలో ముడి బియ్యం మాదిరిగానే పొట్టు తీయని ఓట్స్, గోధుమ, బార్లీ వంటి వాటిని అలాగే తీసుకోవడం వల్ల పొట్టుతీసిన వాటితో పోలిస్తే తక్కువగా బరువు పెరుగుతారని, అందువల్ల ఇన్సులిన్ విడుదల యంత్రాంగం కూడా నియంత్రితంగా పనిచేస్తూ పూర్తిస్థాయి ఆరోగ్యకరంగా ఉంటుందంటున్నారు పరిశోధకులు 'అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్'లో ప్రచురితమైంది. ఇలా తినడం వల్ల ఊబకాయం తగ్గడంతో పాటు స్థూలకాయంతో వచ్చే అనేక అనర్థాలనూ తగ్గించుకోవచ్చన్నది పరిశోధకుల మాట.



## అందం కోసం బ్యూటీ పార్లర్స్ కే వెళ్లాలా ఏంటి..?


# అవిసె గింజలతో కూడా సాధ్యం..!

అవిసె గింజలు చాలా ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్లే ప్రతి ఇంట్లో వీటిని విరివిగా ఉపయోగిస్తూ ఉంటారు. వీటిలో ఉండే ఓమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్ అందాన్ని రెట్టింపు చేయడంలో సహాయపడతాయి. అవిసె గింజలను మూడు నుంచి నాలుగు గంటలు నీటిలో నానబెట్టి అనంతరం పేస్ట్ లాగా తయారు చేసుకోవాలి. దీన్ని ముఖానికి అప్లై చేయడంతో ముఖం అండ్ మెడ అందంగా తయారవుతుంది. అవిస గింజల పేస్ట్ ను లేదా జల్ ను తరచూ మీ చర్మంపై రాసుకోవడం ద్వారా చర్మం బిగుతుగా మారుతుంది. అదేవిధంగా నిత్యం యవ్వనంగా ఉండవచ్చు. అవిస గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టి అనంతరం రోజ్ వాటర్ లో కలిపి ఫేస్ ప్యాక్ వేసుకోవచ్చు. దీన్ని ముఖానికి అప్లై చేయడం ద్వారా మెరిసే చర్మం మీ సొంతం అవుతుంది. బయట చర్మంతో పాటు లోపలి చర్మం ఆరోగ్యంగా ఉంటేనే ముఖంపై సహజమైన మెరుపు కనిపిస్తుంది. అవిసె గింజల పొడిని ఒక గుడ్డు తెల్ల సోనాలో కలిపి ఫేస్ ప్యాక్ గా ఉపయోగిస్తే చర్మం లోపల నుంచి ఆరోగ్యంగా మారుతుందని నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. అదేవిధంగా అవిస గింజల నూనెను ఉపయోగించడంతో మీ జుట్టు బలంగా మారుతుంది కూడా. అదేవిధంగా మెరిసే కురుల కోసం ఈ నూనెను తలచు ఉపయోగించవచ్చు. అవిసె గింజలతో తయారు చేసిన హెయిర్ జెల్ తో జుట్టు కుదుళ్ళు బలంగా తయారవుతాయి. జుట్టు ఒత్తుగా కూడా పెరుగుతుంది. ఇక పచ్చి అవిసె గింజలు రోజు తినడం ద్వారా మీ జుట్టు ఆరోగ్యంగా మెరుగుపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ ఈ గుణాలు మన జుట్టుకి అండ్ శరీరానికి బాగా తోడ్పడతాయి. అవిస గింజలతో చేసే హెయిర్ ప్యాక్ చుండ్రు సమస్యను తగ్గిస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల అవిసె గింజలను పొడి చేసుకుని అందులో 1/2 కప్పు పెరుగు అండ్ నాలుగు చుక్కల నూనె వేసుకుని మీ జుట్టుకు పట్టిస్తే మీ జుట్టు మృదువుగా అండ్ చుండ్రు పోతుంది కూడా. ఇన్ని ఉపయోగాలున్న అవిస గింజలను ప్రతి రోజు కాకపోయినా వారానికి రెండు రోజులు మీ మొఖానికి అండ్ హెయిర్ కి అప్లై చేసి ఈ అద్భుతమైన బెనిఫిట్స్ ని మీ సొంతం చేసుకోండి.



# కొత్త సిమ్ కార్డ్ రూల్స్!..

ఒకే పేరుతో అనేక సిమ్ కార్డులను తీసుకోవడం వల్ల ఇప్పుడు అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. టెలికామ్ చట్టంలో పేర్కొన్నదానికంటే కూడా ఎక్కువ సిమ్ కార్డులను తీసుకుంటే భారీ జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. పదేపదే నిబంధనను ఉల్లంఘిస్తే జైలుకు కూడా వెళ్లాల్సి వస్తుంది. ఒక వ్యక్తి ఎన్ని సిమ్ కార్డులను తీసుకోవచ్చు. ఒక పేరు మీద ఎన్ని సిమ్ కార్డులున్నాయని ఎలా తెలుసుకోవాలి అనే వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం. ఒక వ్యక్తి ఎన్ని సిమ్ కార్డులను తీసుకోవాలి అనే అంశం, వారు ఎక్కడ సిమ్ కార్డు తీసుకుంటున్నారనే దానిపై ఆధారపడి ఉంటుంది. అయితే సాధారణంగా ఒక వ్యక్తి తొమ్మిది సిమ్ కార్డులను తీసుకోవచ్చు. అయితే జమ్మూ & కాశ్మీర్, అస్సాం, ఈశాన్య లైసెన్స్‌డ్ సర్వీస్ ఏరియాలలో అయితే ఒక వ్యక్తి ఆరు సిమ్ కార్డులను మాత్రమే తీసుకోవాలి. కొత్త టెలికమ్యూనికేషన్స్ యాక్ట్ 2023 ఈ నిబంధనలను అమలులోకి తెచ్చింది. కొత్త టెలికమ్యూనికేషన్స్ యాక్ట్ 2023 ఈ నిబంధనలను ఉల్లంఘించి.. నిర్ణయించిన సంఖ్యకంటే ఎక్కువ సిమ్ కార్డులను కలిగి ఉంటే వారికి జరిమానా విధించే అవకాశం ఉంది. ఆ తరువాత మళ్ళీ ఈ రూల్ అతిక్రమిస్తే మొదటిసారి నేరానికి రూ. 50000 వరకు జరిమానా విధిస్తారు. ఆ తరువాత మళ్ళీ రిపీట్ అయితే.. రూ. 2 లక్షల జరిమానా విధిస్తారు. కొన్ని సందర్భాల్లో జైలుపాలయ్యే అవకాశం కూడా ఉంది. కొత్త టెలికమ్యూనికేషన్స్ యాక్ట్ 2023 ప్రకారం.. మోసం, చీటింగ్ చేయడానికి సిమ్ కార్డ్‌లను ఉపయోగిస్తే, అటువంటి వారికి 3 సంవత్సరాలు జైలు శిక్ష, రూ. 50000 జరిమానా విధిస్తారు. కొన్ని సందర్భాల్లో జైలు శిక్ష, జరిమానా రెండూ పడే అవకాశం ఉంది. ఒక వ్యక్తి పేరు మీద ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయని తెలుసుకోవడానికి ప్రభుత్వం 'సంచార్ సాథీ' అనే ప్రత్యేక పోర్టల్‌ని ప్రవేశపెట్టింది. ఇందులో మీ పేరు మీద ఎన్ని సిమ్ కార్డ్‌లు రిజిస్టర్ అయ్యాయో చాలా సులభంగా చెక్ చేసుకోవచ్చు.



# సావాసం



"అమ్మగారూ.."రాజమ్మ పిలుపుతో, చేనంతా కలియ చూస్తున్న జానకమ్మ ఉలిక్కిపడింది. "ఈ మిరప చేను మాదే అమ్మగారూ! అరెకరం ఉంటది. మిర్చి ఏరడానికి కూలి మదుసులు దొరుకుతలేరు. అందరి తోటలు ఇప్పుడే కోతకొస్తయి కదా! గందుకని కైకిలికి కొద్దిమందే దొరికింద్రు" అన్నది రాజమ్మ. మిరప తోటలో ఎర్రగా పండిన మిరపపండ్లు ఎంతో ఆనందాన్ని, ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయి. ఊరికి దగ్గరలోనే ఉన్నది ఆ చేను. "ఏం పని లేకుండ, ఇంటికాడ ఉత్తగనే కూసుంటే ఏం తోస్తది అమ్మగారూ! పాత ఇసయాలన్నీ యాదికొచ్చి గుబులైతుంటది. జర గిట్ల అటు, ఇటు తిరుగుతా ఉంటే మదికి కాస్త ఊరట వస్తది. గందుకనే నిన్ను ఇక్కడికి తోలుకొచ్చిన" అన్నది రాజమ్మ. లింగాపురం చిన్న గ్రామం. అతని కుమారుడైన వరదాచార్యులు కూడా తండ్రితోపాటు గుడికి వెళ్లేవాడు. అలా వెళుతూ అర్చకత్వం, పౌరోహిత్యం నేర్చుకున్నాడు. ఆ ఊరిలో శ్రీవైష్ణవుల కుటుంబాలు, బ్రాహ్మణుల కుటుంబాలు మరో నాలుగు ఉన్నాయి. కాలక్రమేణా దొర ఏర్పాటు చేసిన గుడిమాన్యం, ఊరి రాజకీయాలలో హరించుకుపోయింది. తిరువెంగళాచార్యుల అనంతరం వరదాచార్యులు అర్చకత్వానికి వచ్చేసరికి.. గుడికి వచ్చే ఆదాయం శూన్యమైపోయింది. గుడిలో రోజూ దీపం ముట్టించాలన్నా.. వరదాచార్యులే తన చేతి చమురు వదిలించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వరదాచార్యులకు జానకమ్మతో వివాహం జరిగిన తర్వాత, కుటుంబ జరుగుబాటే కష్టమైపోయింది. గుడి అర్చకత్వంతోను, పౌరోహిత్యంతోను, ఒక కుటుంబం జీవించగలగడం చాలా కష్టమని అనుభవపూర్వకంగా తెలుసుకున్నారు. ఈలోగా కొడుకు వెంకటాచార్యులు, కూతురు గోదాదేవి జన్మించారు. "ఏమండీ! ఈ అర్చకత్వంతో మనం బతకడం, పిల్లలను చదివించుకోవడం కష్టం అవుతూ ఉంది కదండీ. మన ఊర్లో ఉన్న మన బంధువులు, బ్రాహ్మణ కుటుంబాలు కూడా పట్నానికి వలస పోతున్నారు కదండీ. మనం కూడా పట్నానికి వెళ్లి బతుకుదెరువు వెతుకుందామండీ" అంటూ బతిమిలాడింది జానకమ్మ. "ఈ వరదరాజ స్వామి గుడి, అర్చకత్వం మా తండ్రిగారి కోరిక మేరకు మన కుటుంబానికి లభించిన అదృష్టం. ఇదంతా వదిలేసి, ఇప్పుడు అర్ధంతరంగా వెళ్లిపోతే ఆయన ఆత్మ శాంతిస్తుందంటావా జానకీ " అన్నాడు వరదాచార్యులు. "ఆత్మల శాంతికోసం ఆలోచిస్తే, మన ఆత్మారాముడు ఎలా శాంతిస్తాడండీ? పిల్లలకు రెండు పూటలా కడుపునిండా తిండి పెట్టుకోవాలి కదా? పట్నంలో ఏదో ఒక పని చేసుకొని బతకవచ్చు. ఈ అరుపులకు, అలికిడికి రాజమ్మ బయటికి వచ్చింది. "ఏమైందిరా మల్లిగా! అయ్యగారికి ఏమైంది?" అడిగింది రాజమ్మ. "ఏమోనత్తా! గంట కొట్టుకుంటా కొట్టుకుంటా గట్లనే పక్కకు ఒరిగిపోయిండు. ఎంత పిలిచినా పలుకుతలేడు" అన్నాడు మల్లిగాడు. "అమ్మగారూ పద.. పొయ్యి చూద్దాం" అంటూ జానకమ్మను తీసుకొని వెళ్లింది రాజమ్మ. గుడిలో అచేతనంగా పడి ఉన్నాడు వరదాచార్యులు. రాజమ్మ మల్లిగాణ్ని పంపించి, ఆ ఊర్లో ఉన్న ఆర్ఎంపీ డాక్టరును పిలిపించింది.

డాక్టర్ వచ్చి పరీక్షించాడు.

"ఇది పక్షవాతం స్ట్రోక్ లాగా ఉన్నదమ్మా ! పక్కూరు గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకుపోండి" అని చెప్పి వెళ్లిపోయాడు. రాజమ్మ తన భర్తను పిలిపించి, బండి కట్టించి.. అయ్యగారిని పక్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లింది. జానకమ్మ అంటే రాజమ్మకు చాలా ఇష్టం. ఇద్దరూ దాదాపు ఒకే ఈడువారు. దాదాపు ఒకే సంవత్సరం పెళ్లయి అత్తగారింటికి వచ్చారు. ఆ ఇద్దరి మధ్య స్నేహం బాగా అల్లుకుపోయింది. జానకమ్మ శ్రీవైష్ణవుల ఇంటిపిల్ల కాబట్టి.. రాజమ్మ ఆమెను ఎప్పుడూ గౌరవంగా 'అమ్మగారూ' అని పిలిస్తే.. జానకమ్మ ఆప్యాయంగా 'రాజమ్మా!' అని పిలిచేది. రాజమ్మ సహకారంతో వరదాచార్యులకు చికిత్స చేయించింది జానకమ్మ. అతనికి పక్షవాతం అని డాక్టర్లు చెప్పారు. మంచంలో ఉలుకుపలుకు లేకుండా పడి ఉన్న చెట్టంత మనిషిని చూస్తుంటే గుండెలు ఆర్చుకుపోతున్నాయి జానకమ్మకు. ఇంట్లో తిరుగుతున్న ఇద్దరు చిన్నపిల్లలను చూస్తూ ఏం చేయాలో, జీవితాన్ని ఎలా గడపాలో తెలియక దుఃఖ సముద్రంలో మునిగిపోయింది. పూజారి అక్షతలు చల్లి ఆశీర్వచనాలు పలికేవాడు. ఆ సందర్భంలో ఆ భక్తులలో కనిపించే గౌరవ మర్యాదలు చూస్తున్న వెంకటాచారికి, తన తండ్రి ఎంతో గొప్పవాడని, సాక్షాత్తూ భగవంతుడే అన్న తలంపు కలిగేది. తాము ఎంతో గొప్పవాళ్లం కాబట్టే, అలా గౌరవిస్తున్నారని భావన కలిగేది. కానీ, పక్షవాతం వచ్చి మంచాన పడిన తండ్రిని చూస్తూ ఉంటే.. అమ్మ కూలికి వెళ్లి తెచ్చిన జొన్న గటకతో కడుపులు నింపి, ఆకలి తీర్చుకుంటూ ఉంటే.. జీవితంలో మరోకోణం కూడా ఉంటుందని వెంకటాచార్యులకు అర్థమైంది. ఈ గింజలు గట్క వొండు. అయ్యగారికి, ఈ పిల్లలకు ఇంత తినిపించు. బాధపడతా కూసుంటే ఆకలి తీరదు కదా అమ్మా" అంటూ ఓదార్చి వెళ్లిపోయింది రాజమ్మ.

అప్పటికి రెండు రోజులైంది ఆ ఇంట్లో పొయ్యి రాజేసి. జానకమ్మకు ఆ గింజలే అమృతం లాగా అనిపించింది. జొన్న గటక తినడం పిల్లలకు ఎంతో కష్టమైంది. కొడుకు వెంకటాచార్యులు జొన్న గటక చూసి.. "అమ్మా! ఇది మనం తినే అన్నంలాగా లేదు కదమ్మా" అంటూ మొహం విరిచాడు. "నాన్నగారికి ఆరోగ్యం తొందరగా నయం కావాలంటే.. ఈ ఆహారమే ఇవ్వాలని డాక్టరు చెప్పాడు బాబూ. మరి నాన్నగారికి త్వరగా నయం కావాలి కదా నాన్నా" అంటూ నచ్చచెప్పింది జానకమ్మ. కష్టాల ఊబిలో ఉన్న జానకమ్మకు ఎలాగైనా సహాయం చేయాలని అనుకున్నది రాజమ్మ. కానీ ఏం చేయాలో అర్థం కాలేదు. అదే విషయం తన భర్తతో మాట్లాడింది. అతడి సలహా నచ్చింది ఆమెకు.

మర్నాడు రాజమ్మ తాను చేనుకు వెళ్లేటప్పుడు..

"జానకమ్మ గారూ! నాతోపాటు చేనుకు పోదాం రా. ఊరికెనే ఇంట్ల కూసుంటే గుబులుగ ఉంటది" అంటూ తనవెంట చేనుకు తీసుకెళ్లింది. అక్కడ ఒక గంట తర్వాత జానకమ్మకు విసుగు అనిపించింది. రాజమ్మ ఒక గంప తెచ్చి జానకమ్మకు ఇచ్చింది. "నాకు కాస్త సాయం చెయ్యండి అమ్మగారూ! ఈ పండు మిరపకాయలు తెంపి బుట్టలో వెయ్యి. ఏదో పని చేస్తా ఉంటే.. మనసు తెరిపిన పడుతది కదా!" అని ప్రోత్సహించింది. చేనులో కూలోళ్లను చూస్తూ కూర్చుంటే, నిజంగానే విసుగు చెందిన జానకమ్మకు.. కాస్త ఏదైనా పని చేస్తుంటే బావుండు అనిపించింది. తనుకూడా వాళ్లతో పాటు కూలి పనికి వెళుతున్నానని. కానీ, ఆ పని కూడా చేయకపోతే, ఆ కాసిన్ని తిండి గింజలు కూడా దొరకవనే సత్యం కూడా అవగతమైంది ఆమెకు.

ఆ విధంగా జానకమ్మను తన పరిధిలోకి తీసుకొచ్చుకున్నది రాజమ్మ.

"మీలాంటి పెద్దోల్లకు సాయపడితే మాకు పోయిన జన్మల పాపాలు పోతాయట తల్లీ" అంటూ జానకమ్మను తనవెంట కూలికి తీసుకొని పోయేది రాజమ్మ. కాలచక్రం తిరిగి పోయింది. వెంకటాచార్యులు చదువు పూర్తయ్యాక.. ప్రభుత్వ ఉద్యోగం దొరికింది. హాస్పిటల్లో రాజమ్మను చూడ్డానికి వెళ్లిన జానకమ్మ.. తన కిడ్నీని రాజమ్మకు ఇస్తానని చెప్పింది. డాక్టర్లు పరీక్ష చేసి.. ఆమె కిడ్నీ సరిపోతుందని చెప్పారు. కానీ, జానకమ్మకు ఇంట్లోంచి వ్యతిరేకత ప్రారంభమైంది.

వరదాచార్యులు, అతని వియ్యంకుడు పరమేశం దీనిని వ్యతిరేకించారు.

"తక్కువ కులం వాళ్లతో సహవాసం చేయడమే దోషం. నిత్యాగ్ని హొత్రంలాంటి మన శ్రీ వైష్ణవ కుటుంబాలకు, ఆ తక్కువ కులం వాళ్లతో సావాసం ఏమిటి? ఇంతకాలం అడిగేవాళ్లు లేరనేగా! ఇప్పుడు ఈ ఇంటికి పిల్లనిచ్చిన వ్యక్తిగా నేనందుకు ఒప్పుకోను. అసలు ఆ తక్కువ కులం వాళ్లతో స్నేహమే నాకు ఇష్టం లేదు. మనవి సంశ్రయణాలు చేసిన సంప్రదాయ కుటుంబాలు. నిత్యం పూజలు, పునస్కారాలు చేసే శ్రీ వైష్ణవులం. ఈ కుల భ్రష్టతకు నేను ఒప్పుకోను. మనవాళ్లు కిడ్నీలు కూడా అలాంటి వారికి ఇవ్వకూడదు" అంటూ ఒంటికాలు మీద లేచాడు పరమేశం. తన బిడ్డను వెంకటాచార్యులకు ఇచ్చి పెళ్లి చేశాడు కాబట్టి.. ఆ విధంగా తన ఆధిక్యతను నిలుపుకోవాలని అతని ప్రయత్నం. నివ్వెరపోయిన జానకమ్మ.. వెంకటాచార్యుల వైపు చూసింది. ఆమె కళ్లలో నీళ్లు లేవు. గత కాలంలో తాము పడిన కష్టం, రాజమ్మతో ఆమె స్నేహం, రాజమ్మ చేసిన సహాయ సహకారాలు అన్నీ కనిపించాయి వెంకటాచార్యులకు. నెమ్మదిగా లేచి వచ్చి, తల్లి భుజం మీద చేయి వేశాడు. తల్లిని దగ్గరికి పొదువుకున్నాడు. ఆమె నుదుట ముద్దు పెట్టుకున్నాడు.

"మామయ్యా! మీ ఆరాటంలో అర్థం ఉన్నది. కానీ మానవత్వం లేదు. మా నాన్నగారికి జబ్బు చేసి, మంచాన పడి ఉన్న రోజున..ఈ విషయంలో మా అమ్మ ఏ నిర్ణయం తీసుకుంటే, దానికి అందరం బద్ధులమై ఉండాలి. ఇష్టం లేనివాళ్లు ఇప్పుడే వెళ్లిపోవచ్చు" అన్నాడు వెంకటాచారి ప్రశాంతంగా.

తూటాల్లాగా వెలువడిన ఆ మాటలలో ఒక నిర్దిష్టమైన నిర్ణయం కనిపించింది. పరిమళ లోపలికి వెళ్లి బ్యాగు తెచ్చి తండ్రికి ఇచ్చి.. గుమ్మం దాకా సాగనంపి వచ్చింది. చెట్టంత కొడుకు నీకు అండగ ఉన్నడు. ఏడవకుండ్రి. కండ్లు తుడ్సుకోండి!" అన్నది రాజమ్మ. "నీ సావాసమే నాకు కొండంత అండ రాజమ్మా!" అంటూ చీర కొంగుతో కళ్లు తుడుచుకున్నది జానకమ్మ.


నెల్లుట్ల రుక్మిణి

కష్టాల్లో ఉన్నవారికి ఎలాగైనా సాయం చేయాలనే తపన.. మానవ జీవితానికి విలువను తీసుకొస్తుంది. అలాంటి తపనతో ఉన్న ఓ నిరుపేద స్నేహితురాలికి, ఆమె ఆప్యాయతకు, స్నేహబంధానికి, సామాజిక అంతరాలు అడ్డురావని చెప్పే కథ.. 'సావాసం'. రచయిత్రి నెల్లుట్ల రుక్మిణి. మనుషులను, జీవితాలను, ప్రకృతిని పరిశీలించడం.. చిన్నప్పటినుంచే అలవాటు చేసుకున్నారు. 50 ఏళ్ల కింద.. ఇల్లెందు క్రాంతి స్కూలు ప్రిన్సిపాల్‌గా పని చేసినప్పుడు.. పేద విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన చేసేవారు. ఆ పిల్లల తల్లిదండ్రులతో కలిగిన పరిచయం.. వీరిలో కథలు రాయాలనే తలంపునకు కారణమైంది. వారు చెప్పిన జీవిత వెతలనే, కథలుగా మలిచేందుకు ప్రయత్నించారు. వీరు రాసిన పలు కథలు.. కొత్తగూడెం రేడియో కేంద్రంలో మూడేళ్లపాటు ప్రసారమయ్యాయి. అనేక కథలు వివిధ పత్రికలలో ప్రచురితమయ్యాయి. 'వెన్నెల పూలు' బాలగేయ సంపుటి, 'బతుకు ఎతలు' కథల సంపుటిని ముద్రించారు. అనేక బహుమతులు, అవార్డులు, సన్మానాలు అందుకున్నారు. నిర్మాతగా.. శ్రీ వెంకటేశ్వర మహత్యం, ఈ రాత్రి గడిస్తే చాలు చిత్రాలను నిర్మించారు.


# ఈ ఐదు నగరాలు ప్రపంచంలోనే సంపన్నమైనవి.. అన్ని సౌకర్యాలకు నెలవు..











ప్రపంచవ్యాప్తంగా అనేక నగరాలు ఉన్నాయి. వీటిలో కొన్ని పర్యాటక రంగంలో బెస్ట్, కొన్ని టెక్నాలజీలో బెస్ట్. అయితే చాల సిటీస్ మంచి జీవన వైవిధ్యం కలిగి ఉన్నాయి. అలాగే ప్రపంచంలో సంపన్న నగరాలు కూడా ఉన్నాయి. అయితే ప్రపంచవ్యాప్తంగా అనేక మందికి విద్య, ఉద్యోగంతో పాటు అన్ని అనువైన సౌకర్యాల అందించే నగరాలు కొన్ని మాత్రమే ఉన్నాయి. వాటిలో టాప్ 5 నగరాలూ ఏంటి.? ఈ స్టోరీలో తెలుసుకుందామా..

**న్యూయార్క్ నగరం,** యూనిట్ స్టేట్స్ అఫ్ అమెరికాలోని న్యూయార్క్ ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. ఇది చాలా మంది బిలియనీర్లకు నిలయం. బలమైన ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, టెక్ మార్కెట్‌ను కలిగి ఉంది. ప్రపంచ దేశాల నుంచి చాలామంది ప్రజలు ఇక్కడికి జాబ్స్ చేయడానికి వస్తారు.

**టోక్యో, జపాన్:** టోక్యో ఆసియాలో బలమైన నగరంగా మిగిలిపోయింది, అనేక ధనిక కుటుంబాలు, కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడ పాత సంస్కృతి, కొత్త వ్యాపారం మిశ్రమంగా ఉన్నాయి. జపాన్ ఎప్పుడు టెక్నాలజీలో ప్రపంచదేశాల అన్నింటికంటే ముందే ఉంటుంది.

**శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియా,** సిలికాన్ వ్యాలీతో సహా బే ఏరియా ఇప్పటికీ గూగుల్, ఆపిల్, ఫేస్‌బుక్ వంటి టెక్ దిగ్గజాలకు కేంద్రంగా ఉంది. ఇక్కడ చాలా మంది టెక్, స్టార్టప్‌లలో పనిచేస్తున్నారు. ఈ ప్రాంతం లక్షాధికారులతో నిండి ఉంది.

**లండన్,** లండన్ ఒక ప్రపంచ ఆర్థిక కేంద్రం. అనేక మంది సంపన్నులకు నిలయం. దీనికి బ్యాంకింగ్, ఫ్యాషన్, రియల్ ఎస్టేట్‌తో బలమైన సంబంధాలు ఉన్నాయి. ఈ నగరం విద్యారంగానికి ప్రసిద్ధ చెందింది. భారత్ సహా అనేక దేశాల విద్యార్థులు ఈ సిటీకి చదువుకోవడానికి వెళ్తారు.

**సింగపూర్:** సింగపూర్ ఆసియాలో ఒక పెద్ద ధన కేంద్రంగా మారింది. దాని తక్కువ పన్నులు, శుభ్రమైన వ్యవస్థ, బలమైన బ్యాంకింగ్ దీనిని ధనవంతులు, వ్యాపారాలకు అనువైనదిగా చేస్తాయి. తక్కువ పన్ను కారణం అనేక దేశాల ప్రజలు ఇక్కడకి పని కోసం వెళ్తుంటారు.

# మజ్జిగలో చిటికెడు ఇంగువ కలిపి తాగితే ఏం జరుగుతుందో తెలుసా..?














మజ్జిగతో కలిగే లాభాలేంటో దాదాపు ప్రతి ఒక్కరికీ తెలిసిందే, అయితే, మజ్జిగని నేరుగా తాగే బదులు ఓ పదార్థం కలిపి తాగితే బోలెడన్నీ లాభాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇంగువ శరీరంలో ఎసిడిటీని తగ్గిస్తుంది. ఇంగువ ఇమ్యూనిటీని బలపరుస్తుంది. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో మజ్జిగ తాగితే ఇంగువ తాగితే చాలా మంచిది. ఇంగువలో రోగ నిరోధకత, యాంటీ ఆక్సిడెంట్లు చాలా ఎక్కువ. ఇంగువతో బీపి తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగ్గా మారుతుంది. రక్తం గడ్డకట్టడం లాంటి సమస్యలు ఉండవు. దీని వల్ల స్ట్రోక్, గుండె సమస్యలు, ప్రమాదకర సమస్యలు రావు. ఇంకా మరెన్నో లాభాలు ఉన్నాయని అవన్నీ తెలియాలంటే.. పూర్తి వివరాల్లోకి వెళ్లాల్సిందే...

మజ్జిగలో ఇంగువ కలుపుకుని తాగితే జీర్ణక్రియకు అద్భుతంగా ఉపయోగపడుతుంది. మజ్జిగలో కొద్దిగా ఇంగువ కలుపుకుని తాగితే గ్యాస్, ఉబ్బరం, ఎసిడిటీ సమస్యలు తగ్గుతాయి. పరగడుపున మజ్జిగ తాగితే చాలా మంచిది. జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఇంగువ కలిపితే మరింత ఉపయోగం. ఇంగువ కలిపి తాగితే చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

గ్లాసు మజ్జిగలో 50-80 కేలరీలు ఉంటాయి. నెమ్మదిగా కరగడం వల్ల కడుపు నిండుగా ఉన్నట్టుంటుంది. మజ్జిగలో ప్రో బయోటిక్స్ పెద్దమొత్తంలో ఉంటాయి. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. బరువు తగ్గించే ఉపయోగపడుతుంది.

గ్లాసు మజ్జిగలో 50-80 కేలరీలు ఉంటాయి. నెమ్మదిగా కరగడం వల్ల కడుపు నిండుగా ఉన్నట్టుంటుంది. మజ్జిగలో ప్రో బయోటిక్స్ పెద్దమొత్తంలో ఉంటాయి. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. బరువు తగ్గించేందుకు ఉపయోగపడుతుంది.

మజ్జిగలో జీర్ణవ్యవస్థ మెరుగుపర్చే ప్రో బయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. ఇంగువ జీర్ణశక్తికి సంబంధించిన సమస్యలకు మందుగా పని చేస్తుంది. భోజనం చేసిన తరువాత చిటికెడు ఇంగువ, చిటికెడు ఉప్పును మజ్జిగలో కలిపి తీసుకుంటే పొట్టలో గ్యాస్ సమస్య గ్గుతుంది. దీనివల్ల ఆహారం చక్కగా జీర్ణమవుతుంది.

మజ్జిగలోని లాక్టోస్ కొంతమందికి అలర్జీలు, జీర్ణ సమస్యలకి కారణమవుతుంది. దీని వల్ల కొంతమందికి కడుపునొప్పి, విరోచనాలు, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. కడుపు నొప్పి, విరోచనాలను తగ్గించడానికి కొద్దిగా ఇంగువ కలిపి తీసుకుంటే మంచిది. మెరుగైన జీర్ణక్రియతో పాటు ఆరోగ్యం బాగుంటుంది.

మ్మిరి కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్య సమస్యలుంటే దీర్ఘకాలిక వ్యాధుల మందులు తీస్నుకునేవాళ్లు మజ్జిగ ఇంగువ తాగకూడదు.

ఇంగువ కలిపిన మజ్జిగ తీసుకోవటం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా మారుతుంది. కడుపు నిండుగా ఉంటుంది. దీంతో అనారోగ్యకర ఆహారం ఎక్కువగా తినకుండా ఉంటారు. ఈ కారణంగానే బరువు తగ్గుతారు. ఈ రెండింటిని కలిపి తీసుకుంటే మహిళల్లో పీరియడ్స్ టైమ్‌లో వచ్చే నొప్పి, తిమ్మిరి కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్య సమస్యలుంటే దీర్ఘకాలిక వ్యాధుల మందులు తీస్నుకునేవాళ్లు మజ్జిగ ఇంగువ తాగకూడదు.

# మీ ఇంట్లో దోమలు ఎక్కువగా ఉన్నాయా..? ఈ నాచురల్ టిప్స్‌ను పాటించండి చాలు..!



వర్షాకాలం వచ్చేసింది. సీజనల్ వ్యాధులు ఇప్పటికే చాలా మందికి వస్తున్నాయి. ఈ సీజన్ లో దోమలు కూడా దాడి చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఇలాంటి వాతావరణం ఉంటే దోమలు వృద్ధి చెందడం చాలా సులభతరం అవుతుంది. దీంతో దోమలు పుట్టలు పుట్టలుగా తయారై మన ఇండ్లలోకి వచ్చి మనపై దాడి చేస్తాయి. రాత్రి, పగలు తేడా లేకుండా మన రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తుంటాయి. దీంతో మనకు అనేక విష జ్వరాలు, ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. అయితే కొన్ని రకాల సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే దోమల బెడద ఉండదు. దోమలను తరిమి కొట్టవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. దోమలను తరమాలంటే ముందుగా దోమలు లేకుండా చూడాలి. ఇంటి చుట్టు పక్కల లేదా ఇంట్లో నీరు నిల్వ ఉండకుండా చేయాలి. దోమలకు ఇవే ఆవాసాలు కనుక నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చేయాలి.

**ఆయిల్స్..**

చెత్తను కూడా శుభ్రం చేయాలి. ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్మికులకు చెత్తను అందించాలి. ఇక దోమలను తరిమేందుకు యూకలిప్టస్ ఆయిల్ అద్భుతంగా పనిచేస్తుంది. ఒక స్ప్రే బాటిల్‌లో కొన్ని నీళ్లను తీసుకుని అందులో కొన్ని చుక్కల యూకలిప్టస్ ఆయిల్ వేయాలి. తరువాత బాగా కలపాలి. దీన్ని దోమలు ఉన్న చోట స్ప్రే చేయాలి. దీంతో దోమలు పారిపోతాయి. సిట్రొనెల్లా ఆయిల్ కూడా ఇలాగే అద్భుతంగా పనిచేస్తుంది. దీన్ని కూడా నీటిలో కలిపి ఉపయోగించాలి. దోమలను తరిమి కొట్టడంలో వేప నూనె కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. మార్కెట్‌లో మనకు పలు రకాల ఎసెన్షియల్ ఆయిల్స్ లభిస్తాయి. ఇవన్నీ కూడా దోమలను తరిమికొట్టగలవు. లావెండర్ ఆయిల్, పెప్పర్ మింట్ ఆయిల్, టీ ట్రీ ఆయిల్, క్లోవ్ ఆయిల్, సినామన్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్.. ఇలా పలు రకాల ఆయిల్స్ లభిస్తాయి. వీటిలో ఏ ఆయిల్‌ను వాడినా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది.

**మొక్కలు..**

దోమలను తరిమికొట్టాలంటే మీ ఇంట్లో కొన్ని రకాల ఇండోర్ మొక్కలను పెంచుకోవాలి. సిట్రొనెల్లా గ్రాస్ అని పిలవబడే ఓ రకమైన గడ్డిని ఇంట్లో పెంచాలి. ఇది మస్కిటో రీపెల్లెంట్ గుణాలను కలిగి ఉంటుంది. దీని వాసన దోమలకు నచ్చదు. దోమలను తరిమి కొడుతుంది. ఈ మొక్క నిమ్మ వాసన వస్తుంది. అందుకనే దోమలు పారిపోతాయి. లావెండర్ అనే మొక్కను ఇంట్లో పెంచుతున్నా కూడా దోమల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ మొక్క నుంచి వచ్చే వాసన కూడా దోమలకు పడదు. దోమలు దూరంగా పారిపోతాయి. తులసి మొక్క ఉన్న ఇంట్లోకి దోమలు రావని చెబుతారు. కనుక తులసి మొక్కను కూడా పెంచుకోవాలి. బంతి పూల మొక్కలను ఇంట్లో లేదా ఇంటి ఆవరణలో పెంచితే దోమల బెడద నుంచి రక్షణ లభిస్తుంది. బంతిపూలు వెదజల్లే వాసన దోమలకు నచ్చదు. దోమలు దూరంగా పారిపోతాయి.

**ఈ చిట్కాలు కూడా..**

పుదీనా మొక్కలను ఇంట్లో పెంచుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. పుదీనా ఆకుల నుంచి వచ్చే వాసన దోమలకు నచ్చదు. అవి దూరంగా పారిపోతాయి. లెమన్ బామ్ అనే మొక్కను పెంచుతున్నా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది. దీని నుంచి వచ్చే ఘాటైన నిమ్మ వాసన దోమలకు నచ్చదు. ఇది దోమలను పారిపోయేలా చేస్తుంది. అలాగే రోజ్‌మేరీ మొక్కలను కూడా ఇంట్లో పెంచుకోవచ్చు. ఇవి కూడా దోమల నుంచి రక్షణను అందిస్తాయి. కాట్నిప్, యూకలిప్టస్, వెల్లుల్లి మొక్కలను పెంచుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇవన్నీ దోమలు రాకుండా చేస్తాయి. అలాగే ఒక పాత్రలో కొద్దిగా నీటిని తీసుకుని అందులో కొన్ని కర్పూరం బిళ్లలను వేసి గదిలో పెట్టాలి. దాని నుంచి వచ్చే వాసనకు కూడా దోమలు పారిపోతాయి. అలాగే ఒక నిమ్మకాయను అడ్డంగా కోసి అందులో లవంగాలను గుచ్చి గదిలో కిటికీలు లేదా దోమలు ఉండే ప్రాంతంలో పెట్టాలి. ఈ వాసనకు కూడా దోమలు పారిపోతాయి. ఇలా దోమలను తరిమి కొట్టవచ్చు.

# మేక్ ఇన్ ఇండియాకు షాక్.. భారత్ లక్ష్యాలకు చైనా గండి



కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కారు గొప్పగా ప్రకటించుకున్న 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యానికి చైనా వ్యూహాత్మకంగా గండి కొడుతున్నది. అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో డ్రాగన్ కంట్రీ నుంచి భారత్‌కు మకాం మార్చాలనుకుంటున్న విదేశీ సంస్థలకు జిన్‌పింగ్ ప్రభుత్వం తెలివిగా చెక్ పెడుతున్నది.దేశంలో ఐఫోన్ల ఉత్పత్తికి ఎదురుదెబ్బఫాక్స్‌కాన్ ప్లాంట్ నుంచి 300 డ్రాగన్ ఇంజినీర్లు ఔట్అమెరికాతో ట్రేడ్ వార్ నేపథ్యంలో ప్రాధాన్యంవ్యూహాత్మకంగా అడుగులేస్తున్న జిన్‌పింగ్ సర్కారుమన మార్కెట్‌పై విదేశీ సంస్థల్లో తగ్గుతున్న ఆసక్తిప్రపంచ మార్కెట్‌లో తయారీ హబ్‌గా ఎన్నో ఏండ్ల నుంచి పేరుగాంచిన చైనా.. ఆ హోదాను అంత సులభంగా వదులుకుంటుందా?అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో భారత్‌కు అందివస్తున్న అవకాశాలను చూసి ఊరుకుంటుందా?మోదీ సర్కారు మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలను డ్రాగన్ కంట్రీ వ్యూహాత్మకంగా దెబ్బ తీస్తుండటాన్ని చూస్తే ఇప్పుడివే ప్రశ్నలు తలెత్తుతున్నాయి మరి. కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కారు గొప్పగా ప్రకటించుకున్న 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యానికి చైనా వ్యూహాత్మకంగా గండి కొడుతున్నది. అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో డ్రాగన్ కంట్రీ నుంచి భారత్‌కు మకాం మార్చాలనుకుంటున్న విదేశీ సంస్థలకు జిన్‌పింగ్ ప్రభుత్వం తెలివిగా చెక్ పెడుతున్నది. ఇన్నాళ్లూ ఐఫోన్ల తయారీకి పొరుగు దేశంపై ఆధారపడిన యాపిల్.. కొంతకాలం నుంచి భారత్‌పై దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇక్కడి ఫాక్స్‌కాన్ ప్లాంట్‌లో ఐఫోన్ల తయారీ ఊపందుకున్నది. అయితే ఇప్పుడు ఫాక్స్‌కాన్ యూనిట్ నుంచి ఏకంగా 300 మందికిపైగా చైనా ఇంజినీర్లు వెళ్లిపోతున్నారు. ఇది ఎప్పుడూ జరిగే మార్పు కంటే చాలా ఎక్కువగా ఉండటం ఇప్పుడు మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది.

**వ్యూహాత్మకంగా..**

ఓవైపు అమెరికాతో ట్రేడ్ వార్.. మరోవైపు భారత్‌తో సరిహద్దు సమస్యలున్న తరుణంలో చైనా వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నది. ఈ క్రమంలోనే ఇప్పటికే అరుదైన ఖనిజాల ఎగుమతిపై నిషేధాజ్ఞలు విధించిన జిన్‌పింగ్ ప్రభుత్వం.. అక్కడి నిపుణులు భారత్, వియత్నాం తదితర దేశాల్లో పనిచేస్తుంటే వెనక్కి పిలవాలని కూడా ఆ దేశ కంపెనీలను, రెగ్యులేటర్లకు స్పష్టం చేసింది. తద్వారా తమకు పోటీగా వచ్చే దేశాల్లో నైపుణ్యాభివృద్ధిని అడ్డుకోవాలని భావిస్తున్నది. నిజానికి అమెరికాకు చెందిన యాపిల్.. భారత్‌కు తరలిపోతే, ఆ తర్వాత చైనాలోని ఎన్నో అమెరికన్ టెక్నాలజీ కంపెనీలూ అదే దారిలో క్యూ కడుతాయి. అందుకే పరిస్థితి చేయి దాటకముందే చైనా అప్రమత్తమైందన్న అభిప్రాయాలు ఇప్పుడు అంతటా వినిపిస్తున్నాయి. అయితే ఇదిప్పుడు మేక్ ఇన్ ఇండియాకు శరాఘాతమవుతున్నది.

**ఇతర రంగాల్లో..**

టెక్నాలజీ, ఫార్మా, రక్షణ, ఆటో తదితర రంగాల్లో భారత్ పెట్టుకున్న అభివృద్ధి ఆశల్ని చైనా చిదిమేస్తున్నది. భారత్‌కు వద్దామనుకున్న అక్కడి విదేశీ సంస్థల ప్లాన్లకు ఒక్కసారిగా చైనా వ్యూహాలు బ్రేకులు వేశాయనే చెప్పవచ్చు మరి. ఇక అమెరికా–చైనా మధ్య కుదురుకుంటున్న పరిస్థితులు సైతం అక్కడి విదేశీ సంస్థల్లో భారత్‌పట్ల ఇంతకుముందున్న ఆసక్తిని తగ్గించేస్తున్నాయి.

**భారత్‌కు చెక్**

2026కల్లా భారత్‌లో ఉత్పత్తిని గణనీయంగా పెంచాలని అమెరికాకు చెందిన యాపిల్ భావిస్తున్నది. ట్రంప్ హయాంలో చైనాను నమ్ముకుంటే ఎప్పటికైనా ఏ రకంగానైనా ఇబ్బందేనని భావిస్తున్న యాపిల్.. భారత్‌ను ప్రత్యామ్నాయంగా ఎంచుకున్నది. ఈ క్రమంలోనే తమ ప్రధాన భాగస్వామి ఫాక్స్‌కాన్‌కు చెందిన భారతీయ ప్లాంట్లలో ఐఫోన్ల అసెంబ్లింగ్‌ని వేగవంతం చేస్తున్నది. అయితే ఈ ప్లాంట్ల నుంచి ఒక్కసారిగా 300 మందికిపైగా చైనా ఇంజినీర్లు, టెక్నీషియన్లను ఆ దేశం వెనక్కి పిలిచింది.దీని వెనుక జిన్‌పింగ్ సర్కారు ఆదేశాలున్నట్టు సమాచారం. భారత్‌లో ఐఫోన్ల తయారీకి చైనా ఇంజినీర్లు, ఇతర సాంకేతిక నిపుణులే కీలకం. పైగా భారత్‌లో ఉద్యోగాల్లోకి తీసుకున్న స్థానికుల్లో నైపుణ్యాల పెంపునకు అవసరమైన శిక్షణ ఇచ్చేది కూడా చైనా నిపుణులే. దీంతో ఉత్పత్తితోపాటు ఇక్కడి ఉద్యోగావకాశాలకూ బ్రేక్ పడ్డట్టు అవుతున్నది. నిజానికి రెండు నెలల క్రితం నుంచే భారత్ నుంచి చైనాకు ఎక్స్‌పర్ట్స్ తరలిపోతున్నట్టు బ్లూంబర్గ్ చెప్తున్నది. వీరిలో తైవాన్‌కు చెందినవారే పెద్ద ఎత్తున ఉండటంతో అసలుసిసలైన నైపుణ్యం వీడుతున్నదన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి

# హైదరాబాద్‌లో మలబార్ యూనిట్..



ప్రముఖ ఆభరణాల విక్రయ సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ల సంస్థ..హైదరాబాద్‌లో ఆభరణాల తయారీ యూనిట్‌ను ప్రారంభించింది. రూ.1,000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ యూనిట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్నారు.

**రూ.1,000 కోట్లతో ప్రారంభించిన సంస్థ**

హైదరాబాద్ సిటీ బ్యూరో, జూలై 3 (నమస్తే తెలంగాణ): ప్రముఖ ఆభరణాల విక్రయ సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ల సంస్థ..హైదరాబాద్‌లో ఆభరణాల తయారీ యూనిట్‌ను ప్రారంభించింది. రూ.1,000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ యూనిట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్నారు.తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 9న ఆవిష్కరించబోతున్నామని వెల్లడించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక పాలసీలను మార్చుకోలేదని.. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలను కల్పిస్తూ ముందుకు వెళు_న్నామని తెలిపారు.మలబార్ గ్రూపు చైర్మన్ ఎంపీ అహ్మద్ మాట్లాడుతూ.. రూ.1,000 కోట్ల పెట్టుబడితో 3.45 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఏర్పాటు చేసిన ఈ యూనిట్‌తో ప్రత్యక్షంగా, పరోక్షంగా వెయ్యి మందికి పైగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ఈ నిధులను అంతర్గత వనరులు, పలు బ్యాంకుల వద్ద రుణం తీసుకున్నట్టు చెప్పారు. ఏటా 4.7 టన్నుల బంగారు ఆభరణాలు, 1.8 లక్షల క్యారెట్ల డైమండ్ ఆభరణాలతోపాటు 78 టన్నుల గోల్డ్ రిఫైనింగ్ సామర్థ్యం ఈ ప్లాంట్ కలిగివున్నదన్నారు. ప్రస్తుతం సంస్థకు 13 దేశాల్లో 400కి పైగా షోరూంలను నిర్వహిస్తున్నది

# ఈసారి దేశ జీడీపీ 6.4-6.7%



ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ వృద్ధిరేటు 6.4 శాతం నుంచి 6.7 శాతం మధ్యలో నమోదుకానున్నదని భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) అంచనావేస్తున్నది. అంతర్జాతీయ రాజకీయ అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ దేశీయంగా డిమాండ్ అధికంగా ఉన్నదని సీఐఐ నూతన ప్రెసిడెంట్ రాజీవ్ మెమానీ తెలిపారు.

**ప్రస్తుత ఆర్థిక సంవత్సరంపై సీఐఐ అంచనా**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ వృద్ధిరేటు 6.4 శాతం నుంచి 6.7 శాతం మధ్యలో నమోదుకానున్నదని భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) అంచనావేస్తున్నది. అంతర్జాతీయ రాజకీయ అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ దేశీయంగా డిమాండ్ అధికంగా ఉన్నదని సీఐఐ నూతన ప్రెసిడెంట్ రాజీవ్ మెమానీ తెలిపారు. వస్తు సేవల పన్నులను హేతుబద్ధీకరించడం, కీలక వస్తువులపై 5 శాతం జీఎస్టీ విధింపు, లగ్జరీ ఉత్పత్తులపై 28 శాతం, ఇతర ప్రొడక్టులపై 12-18 శాతంతో పన్ను విధిస్తున్నది. ప్రస్తుతం జీఎస్టీ 5, 12,18, 28 శాతం శ్లాబుల్లో విధిస్తున్నారు.ఈసారి సాధారణం కంటే అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉండటం, రిజర్వుబ్యాంక్ నగదు నిల్వల నిష్పత్తిని తగ్గించడంతో మార్కెట్లో నిధుల ప్రవాహం పెరగడం, క్రమంగా ఆర్బీఐ వడ్డీరేట్లను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం వృద్ధికి ఊతమివ్వనున్నాయన్నారు. దీంతో 2025-26 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ 6.4-6.7 శాతం మధ్యలో నమోదుకానున్నదని చెప్పారు. అయినప్పటికీ కొన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశాలున్నాయన్న ఆయన..బాహ్య ప్రపంచంతో వాణిజ్య ఒప్పందాలు తగ్గుముఖం పట్టడం ప్రతికూల ప్రభావం చూపే ఆస్కారం ఉన్నదని చెప్పారు.

**జీఎస్టీ పరిధిలోకి పెట్రోలియం తేవాలి**

జీఎస్టీ పరిధిలోకి పెట్రోలియం ఉత్పత్తులతోపాటు విద్యుత్, రియల్ ఎస్టేట్, ఆల్కహాల్‌ను కూడా తీసుకురావాలని ఆయన సూచించారు. తద్వారా దేశవ్యాప్తంగా ధరలు ఒకేస్థాయికి దిగిరానున్నట్లు చెప్పారు. మరిన్ని ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టాలని, తద్వారా భారీ పెట్టుబడులను ఆకట్టుకోవడానికి వీలు పడనున్నదన్నారు.

# పతంజలిపై కోర్టుకెక్కిన డాబర్ చ్యవన్‌ప్రాశ్..




ప్రకటనలు నిలిపివేయాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశం.. డాబర్ చ్యవన్‌ప్రాశ్‌కు వ్యతిరేకంగా పతంజలి ఆయుర్వేద్ జారీ చేసిన ప్రకటలన్నింటినీ నిలిపివేయాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కంపెనీ యాడ్స్‌ను ప్రసారం చేయకుండా జస్టిస్ మిని పుష్కర్ణ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తమ కంపెనీ ఉత్పత్తులను పతంజలి కంపెనీ అవమానిస్తోందంటూ డాబర్ కంపెనీ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది.పతంజలిపై కోర్టుకెక్కిన డాబర్ చ్యవన్‌ప్రాశ్.. ప్రకటనలు నిలిపివేయాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశం.. డాబర్ చ్యవన్‌ప్రాశ్‌కు వ్యతిరేకంగా పతంజలి ఆయుర్వేద్ జారీ చేసిన ప్రకటలన్నింటినీ నిలిపివేయాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కంపెనీ యాడ్స్‌ను ప్రసారం చేయకుండా జస్టిస్ మిని పుష్కర్ణ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తమ కంపెనీ ఉత్పత్తులను పతంజలి కంపెనీ అవమానిస్తోందంటూ డాబర్ కంపెనీ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు విచారణ జరిపిన జడ్జి ప్రకటనలు జారీ చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. విచారణ సందర్భంగా ఆయుర్వేద గ్రంథాల్లో పేర్కొన్నట్లుగా తాము మాత్రమే చ్యవన్‌ప్రాశ్ తయారు చేస్తున్నట్లుగా పతంజలి సంస్థ ప్రకటనల్లో పేర్కొంటుందని.. ఇతర సంస్థలు మాత్రం సరైన ఉత్పత్తులు తయారు చేసే పరిజ్ఞానం లేదని ప్రకటనలో పేర్కొంది.అయితే, దీనిపై డాబర్ కంపెనీ హైకోర్టును ఆశ్రయించింది. కంపెనీ యాడ్స్‌ను నిలిపివేయడంతో పాటు తమ పరువుకు భంగం కలిగించినందుకు రూ.2కోట్ల పరిహారాన్ని సైతం ఇప్పించాలని కోరింది. కేవలం తమ ఉత్పత్తులే సరైనవని పతంజలి కంపెనీ ప్రకటనల్లో క్లెయిమ్ చేరసుకుంటోందని డాబర్ ఆరోపించింది. డాబర్ కంపెనీ తరపున న్యాయవాదులు జవహర్ లాలా, మేఘనా కుమార్ విచారణకు హాజరయ్యారు. కోర్టు కేసును జులై 14న మరోసారి విచారించనున్నది. ఇదిలా ఉండగా.. తప్పుదారి పట్టించే ప్రకటనల కేసులో ఇప్పటికే బాబా రామ్‌దేవ్ కోర్టుకు క్షమాపణలు చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది. కొవిడ్, ఇతర వ్యాధులను నయం చేయడంలో పతంజలి తప్పుడు ప్రచారం చేస్తుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.తప్పుదారి పట్టించే ప్రకటనలను ఆపేయాలని సుప్రీంకోర్టు పతంజలిని ఆదేశించింది. అయినా, కంపెనీ ప్రమోషన్స్‌ను ఆపకపోవడంతో పంజతలి కంపెనీపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు బాబా రాందేవ్, ఆచార్య బాలకృష్ణను వ్యక్తిగతంగా కోర్టుకు రావాలని ఆదేశించింది. ఆదేశాలు పాటించకపోతే కోర్టు ధిక్కరణ చర్యలు తప్పవని హెచ్చరించింది. ఆ తర్వాత బాబా రాందేవ్, బాలకృష్ణ క్షమాపణలు చెప్పారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు కేసు విచారణను ముగించింది. ఇదిలా ఉండగా.. హమ్‌దార్ద్ కంపెనీ 'షర్బత్ జిహాద్'పై బాబా రాందేవ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయగా.. కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. కంపెనీ ఉత్పత్తులపై ఎలాంటి ప్రకటనలు చేయొద్దని మే ఒకటిన ఢిల్లీ హైకోర్టు యోగా గురువును ఆదేశించింది.

# రియల్టీకి విదేశీ పెట్టుబడులు దూరం తాజా నివేదికలో కొల్లీర్స్ వెల్లడి




రియల్టీ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి విదేశీ ఇన్వెస్టర్లు జంకుతున్నారు. రాజకీయ, భౌగోళిక అనిశ్చిత పరిస్థితులు నెలకొనడంతో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు రియల్ ఎస్టేట్ రంగం జోలికి వెల్లడానికి పెద్దగా ఆసక్తి చూపడం లేదు. రియల్టీకి విదేశీ పెట్టుబడులు దూరం తాజా నివేదికలో కొల్లీర్స్ వెల్లడిన్యూఢిల్లీ, జూలై 3: రియల్టీ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి విదేశీ ఇన్వెస్టర్లు జంకుతున్నారు. రాజకీయ, భౌగోళిక అనిశ్చిత పరిస్థితులు నెలకొనడంతో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు రియల్ ఎస్టేట్ రంగం జోలికి వెల్లడానికి పెద్దగా ఆసక్తి చూపడం లేదు.దీంతో ఏడాది ఏప్రిల్-జూన్ మధ్యకాలంలో విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడులు ఏడాది ప్రాతిపదికన 33 శాతం తగ్గి 1.69 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్టు కొల్లీర్స్ తాజా నివేదికలో వెల్లడించింది.క్రితం ఏడాది ఇదే సమయంలో 2,533.30 మిలియన్ డాలర్లు(2.53 బిలియన్ డాలర్లు) పెట్టుబడులు పెట్టారు. కానీ, దేశీయ పెట్టుబడిదారులు అత్యధికంగా నిధులు చొప్పించారు. గడిచిన మూడు నెలల్లో 642.8 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టారు. రియల్ ఎస్టేట్ రంగ వృద్ధిలో దేశీయ ఇన్వెస్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, 2021లో మొత్తం పెట్టుబడుల్లో వీరి వాటా 16 శాతంగా ఉండగా, 2024 నాటికి రెండింతలు పెరిగి 34 శాతానికి చేరుకున్నట్టు కొల్లీర్స్ ఇండియా సీఈవో బాదల్ యాగ్నిక్ తెలిపారు

# తుది దశలో చర్చలు.. 48 గంటల్లో భారత్-అమెరికా మధ్య ట్రేడ్ డీల్..!



ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్-అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ ఉత్కంఠకు మరో 48 గంటల్లో తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. ఎ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్-అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ ఉత్కంఠకు మరో 48 గంటల్లో తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందంపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. వాషింగ్టన్‌లో జరుగుతున్న ఉన్నతస్థాయి చర్చలు తుది దశకు చేరుకున్నట్లు తెలిసింది. మరో రెండు రోజుల్లో ఇరు దేశాల మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదరనున్నట్లు తెలుస్తోంది. చర్చలు చివరి దశలో ఉన్నాయని, రానున్న 48 గంటల్లో ఒప్పందం ఖరారయ్యే అవకాశం ఉందని సమాచారం. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి.భారత ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 10 శాతం టారిఫ్ విధిస్తున్న విషయం తెలిసిందే. అయితే, అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ట్రంప్ భారత్ సహా పలు దేశాలపై అదనపు సుంకాలను ప్రకటించారు. ఏప్రిల్ 2న మన దేశంపై ట్రంప్ 26 శాతం అదనపు సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, అదనపు సుంకాలను జులై 9 వరకూ నిలిపివేస్తున్నట్లు ట్రంప్ యంత్రాంగం గతంలోనే ప్రకటించింది. అంతలోపు ఆయా దేశాలు మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాల్సి ఉంటుంది. లేదంటే, జులై 9 నుంచి అదనపు సుంకాలు వడ్డిస్తారు. అంతలోపే వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని ఇరు దేశాలూ భావిస్తున్నాయి. ఈ అదనపు 26 శాతం సుంకం నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని భారత్ కోరుతోంది.వాణిజ్య ఒప్పందంలో ఇరు దేశాలూ వ్యవసాయం, ఆటోమొబైల్స్, ఇండస్ట్రియల్ గూడ్స్, లేబర్ ఇంటెన్సివ్ ప్రొడక్ట్‌లపైనే ఎక్కువగా దృష్టి పెట్టాయి. దేశంలో అధిక ఉపాధి కల్పించే తమ ఎగుమతులపై సుంకాలను గణనీయంగా తగ్గించాలని భారత్ ప్రతిపాదిస్తోంది. ముఖ్యంగా వస్త్రాలు, పాదరక్షలు, తోలు ఉత్పత్తుల ఎగుమతులపై అర్థవంతమైన రాయితీల కోసం భారత్ ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. వ్యవసాయం, డెయిరీ రంగాల్లోనూ తమ ఉత్పత్తులకు పూర్తిస్థాయి మార్కెట్ ప్రవేశం కల్పించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. కానీ, దేశంలోని గ్రామీణ జీవనోపాధి, ఆహార భద్రత దృష్ట్యా ఈ రెండు కీలక రంగాలను ఒప్పందం పరిధి నుంచి దూరంగా ఉంచాలని భారత్ భావిస్తున్నట్లు తెలుస్తోంది

# హైదరాబాద్‌లో గుడ్‌వర్క్స్ కోవర్క్




దేశంలో ఆఫీసులు, కో-వర్కింగ్ సౌకర్యాలు సమకూర్చే ప్రముఖ సంస్థ 'గుడ్‌వర్క్స్ కోవర్క్' ఎక్తా గ్రూప్ భాగస్వామ్యంతో హైదరాబాద్ మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్, జూలై 2(నమస్తే తెలంగాణ): దేశంలో ఆఫీసులు, కో-వర్కింగ్ సౌకర్యాలు సమకూర్చే ప్రముఖ సంస్థ 'గుడ్‌వర్క్స్ కోవర్క్' ఎక్తా గ్రూప్ భాగస్వామ్యంతో హైదరాబాద్ మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. హైటెక్‌సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మొత్తం 1.50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రీమియం గ్రేడ్-ఏ ఆఫీస్ స్థలాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది.'జీసీసీలకు హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా మారింది. ఇందులో మేము కూడా భాగస్వాములం అవుతున్నాం' అని గుడ్‌వర్క్స్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో విశ్వాస్ ముదగల్ తెలిపారు. గుడ్‌వర్క్స్ భాగస్వామ్యంతో హైదరాబాద్‌తోపాటు విశాఖపట్నం, విజయవాడల్లో కూడా ఆఫీస్ స్పేస్‌ను విస్తరించనున్నట్లు ఏక్తా గ్రూపు సీఎండీ శ్రీనివాస మూసాని తెలిపారు. ప్రస్తుతం బెంగళూరుతో పాటు ఇతర మెట్రో నగరాల్లో గుడ్‌వర్క్స్ 8 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్‌ను నిర్వహిస్తుండగా, హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న రెండు కేంద్రాలతో ఇది 10 లక్షల చదరపు అడుగులకు చేరుకోనున్నది.

# ఇండియన్ బ్యాంక్ ఎంసీఎల్ఆర్ తగ్గింపు




కనీస నగదు నిల్వలు లేని పొదుపు ఖాతాలపై విధించే జరిమానాలను పూర్తిగా ఎత్తివేస్తున్నట్టు ఇండియన్ బ్యాంక్ ప్రకటించింది. ఈ నిర్ణయం ఈ నెల 7 నుంచి అమలులోకి రానున్నట్టు పేర్కొంది. ాన్నై, జూలై 2: కనీస నగదు నిల్వలు లేని పొదుపు ఖాతాలపై విధించే జరిమానాలను పూర్తిగా ఎత్తివేస్తున్నట్టు ఇండియన్ బ్యాంక్ ప్రకటించింది. ఈ నిర్ణయం ఈ నెల 7 నుంచి అమలులోకి రానున్నట్టు పేర్కొంది.ఆర్థిక సేవలను మరింత విస్తరించడానికి, సమాజంలో అన్ని వర్గాలకు బ్యాంకింగ్ సేవలను అందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు బ్యాంక్ వర్గాలు వెల్లడించాయి. మరోవైపు బ్యాంక్ ఎల్ఆర్ 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో ఏడాది కాలపరిమితి కలిగిన రుణాలపై వడ్డీరేటు 9 శాతానికి దిగొచ్చింది.



# దీర్ఘాయుష్మాన్ భవ.. రిలీజ్ డేట్ ఫిక్స్

కార్తీక్‌రాజు, నోయల్ ,మిస్తి చక్రవర్తి హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం "దీర్ఘాయుష్మాన్ భవ". ఈ సినిమాకు ఎం.పూర్ణానంద్ దర్శకత్వం వహించారు. త్రిపుర క్రియేషన్స్ పతాకంపై నిర్మాత వంకాయలపాటి మురళీకృష్ణ నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రం ట్రైలర్, పాటలను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమంలో రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కె.ఎల్.దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ..'కొత్త నిర్మాతలకు చిత్ర పరిశ్రమ ఎల్లప్పుడూ స్వాగతం పలుకుతూనే ఉంటుంది. అయితే కొత్త నిర్మాతలు చిత్ర పరిశ్రమ మీద కనీసం ఒక ఏడాది పాటు అవగాహన పెంచుకుని వస్తే బాగుంటుంది. దీనికి సంబంధించి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, ఛాంబర్ తరపున మేము ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ఇస్తూనే ఉన్నాం. పెద్ద, చిన్న సినిమాల సమస్యలు, సాధ్యాసాధ్యాల గురించి ఛాంబర్‌లో చర్చించబోతున్నాం. ఇక ఈ సినిమా విషయానికి వస్తే, మంచి అభిరుచితో, మంచి కాంబినేషన్ ఆర్టిస్టులతో ఈ సినిమా తీసినట్లు అనిపిస్తోంది. తప్పకుండా ఈ చిత్రం ప్రేక్షకులను అలరిస్తుందని ఆశిస్తున్నా" అని అన్నారు. నిర్మాత నట్టి కుమార్ మాట్లాడుతూ.. "చిన్న సినిమాల సమస్యలను తీర్చేందుకు ఇటు పరిశ్రమ, అటు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలి. మల్టీ ఫ్లెక్స్‌ల్లో పేదవాడు సినిమా చూసే విధంగా ఆక్యుపెన్సీలో 20 శాతం టిక్కెట్ రేట్లను 75 రూపాయలుగా నిర్ణయించాలి. ఫామిలీ అంతా కూర్చుని హాయిగా చూసుకునేలా ఈ చిత్రం ఉంటుంది" అని అన్నారు. చిత్ర దర్శకుడు ఎం.పూర్ణానంద్ మాట్లాడుతూ.. "ఫ్యామిలీ ప్యాక్ చిత్రమిది. అందరినీ ఆహ్లాదపరిచే కామెడీ, ఉంది. సోసియో ఫాంటసీగా దీనిని మలిచాం" అని తెలిపారు. ఈ చిత్రంలో ఆమని, కాశీ విశ్వనాథ్, పృథ్వీరాజ్, సత్యం రాజేష్, గెటప్ శ్రీను , తాగుబోతు రమేష్, జె మిని సురేష్, నోయల్, గుండు సుదర్శన్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి వినోద్ సంగీతమందించారు. ఈ చిత్రం ఈనెల 11న థియేటర్లలో విడుదల కానుందని మేకర్స్ ప్రకటించారు.

# 'కుబేర'... ఇదే టాప్



ఈ రోజుల్లో కొత్త సినిమాల జోరంతా వీకెండ్ వరకే. పాజిటివ్ టాక్ తెచ్చుకున్న సినిమాలు కూడా వారాంతం తర్వాత డల్ అయిపోతుంటాయి. ఇంకో వీకెండ్ వచ్చేసరికి మళ్లీ కొత్త సినిమాలు వస్తాయి. అవి లీడ్ తీసుకుంటాయి. ముందు వారం వచ్చిన సినిమా చల్లబడిపోతుంటుంది. ఐతే ఈ వీకెండ్లో మాత్రం భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది. కొత్త సినిమాకు ఆక్యుపెన్సీలు అంతంతమాత్రంగా ఉన్నాయి. గత వారం వచ్చిన సినిమాకు కూడా స్పందన గొప్పగా లేదు. కానీ రెండు వారాల ముందు రిలీజైన సినిమానే లీడ్ తీసుకుంటుండడం విశేషం. ఆ చిత్రమే.. కుబేర. ఈ సినిమా రిలీజై రెండు వారాలు దాటినా.. బాక్సాఫీస్ దగ్గర ఇంకా స్ట్రాంగ్‌గా సాగుతోంది. వీక్ డేస్‌లో ఆక్యుపెన్సీలు పెద్దగా లేవు కానీ.. వీకెండ్ వచ్చేసరికి ధనుష్-నాగ్‌ల సినిమా ,రెండు తెలుగు రాష్ట్రాల్లోని మేజర్ సిటీస్‌లో మంచి ఆక్యుపెన్సీలతో నడుస్తోంది. ముఖ్యంగా మల్టీప్లెక్సుల్లో ఈ సినిమాకు స్పందన బాగుంది. ఈ వీకెండ్లో రిలీజైన 'తమ్ముడు' సినిమాకు పూర్తిగా నెగెటివ్ టాక్ తెచ్చుకోవడంతో తొలి రోజు నుంచే డల్లుగా నడుస్తోంది. శని, ఆదివారాల్లో వసూళ్లు ఆశాజనకంగా లేవు. సినిమా రిజల్ట్ ఏంటో అర్థమైపోయాక నిర్మాత దిల్ రాజు దీన్ని పుష్ చేయడానికి ప్రయత్నించట్లేదు. ఇక గత వారం రిలీజైన 'కన్నప్ప' తొలి వీకెండ్ తర్వాత బాగా డౌన్ అయిపోయింది. మళ్లీ ఆ సినిమా పుంజుకోలేదు. వీకెండ్ వచ్చాక కూడా 'కన్నప్ప' ఆక్యుపెన్సీల్లో పెద్దగా మార్పు కనిపించలేదు. ఈ రెండు చిత్రాలనూ వెనక్కి నెట్టి పాత చిత్రమైన 'కుబేర' లీడ్ తీసుకోవడం విశేషమే. ఐతే తమిళంలో మాత్రం 'కుబేర' తొలి వీకెండ్ తర్వాత వాషౌట్ అయిపోయింది. అక్కడ డిజాస్టర్ అయిన సినిమా.. తెలుగులో మాత్రం సూపర్ హిట్ రేంజిని అందుకుంది.



# రామాయణ' కోసం వారిద్దరికి భారీ రెమ్యునరేషన్

బాలీవుడ్‌లో అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రం 'రామాయణ' దంగల్ మూవీ దర్శకుడు నితీశ్ తివారీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో రాముడిగా బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ నటిస్తుండగా.. సీతగా సాయిపల్లవి కనిపించనున్నారు. అయితే, వారిద్దరి రెమ్యునరేషన్ గురించి పలు వార్తలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రం.. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగం విడుదల కానున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. రామాయణ చిత్రం రెండు భాగాలు కలిపి సుమారు రూ. 1600 కోట్లకు పైగా బడ్జెట్‌తో రకెక్కనుందని సమాచారం. విజువల్ వండర్‌గా రానున్న ఈ మూవీని రాకింగ్ స్టార్ యశ్ నిర్మాణ సంస్థ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్, అలాగే నమిత్ మల్హోత్రా నిర్మాణ సంస్థ ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్ సంయుక్తంగా కలిసి ఈ మూవీని నిర్మిస్తున్నాయి. దేశంలోనే అత్యంత ఖరీదైన సినిమాగా 'రామాయణ' చరిత్ర సృష్టించింది. అయితే, ఈ సినిమాలో రాముడిగా నటిస్తున్న రణ్‌బీర్ కపూర్ రూ. 150 కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు సమాచారం. రెండు భాగాలకు కలిపి ఈ మెత్తం తీసుకుంటున్నారని టాక్. సీతగా నటిస్తున్న సాయి పల్లవి రూ. 15 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటున్నట్లు ఇండస్ట్రీలో ఒక వార్త వైరల్ అవుతుంది. రామాయణ సినిమా లో లంకాధిపతి రావణుడి పాత్రలో 'కేజీఎఫ్' ఫేమ్ యశ్ కనిపించనున్నారు. రవి దూబే (లక్ష్మణుడు), సన్నీ డియోల్ (ఆంజనేయుడు)గా కనిపించను న్నారు. వీరితో పాటు వివేక్ ఒబెరాయ్, రకుల్ ప్రీత్ సింగ్, లారా దత్తా, కాజల్ అగర్వాల్, అరుణ్ గోవిల్, షీబా చద్దా వంటి సూపర్‌స్టార్స్ ఈ మూవీ కోసం పనిచేస్తున్నారు. ఓ



# ఈ వారంలో చిన్న చిత్రాలదే హవా..

## ఓటీటీ, థియేటర్‌లో సందడి చేయనున్న సినిమాలేంటి?

జులై రెండో వారంలో పెద్ద సినిమాలేవి విడుదల కాకపోతుండడంతో చిన్న సినిమాలు క్యూట్ కట్టాయి. ముందుగా ఈ వారం అందరి దృష్టిని ఆకర్షించిన చిత్రం ఆర్కే నాయుడు ది 100. 'మొగలిరేకులు' ఫేం సాగర్ ప్రధాన పాత్రలో రూపొందిన ఈ చిత్రం జులై 11న ప్రేక్షకుల ముందుకు రానుంది.ఇక ఈ సినిమాకి పోటీగా యంగ్ హీరో సుహాస్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ డ్రామా ఓ భామ అయ్యో రామా చిత్రం కూడా జులై 11న థియేటర్స్‌లో సందడి చేయనుంది. ఇక గీతానంద్, మిత్రా శర్మ జంటగా నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ వర్జిన్ బాయ్స్ కూడా ఈ నెల 11న సినిమా థియేటర్లలో రిలీజ్ కానుంది. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ ఇష్టపడే 'సూపర్ మ్యాన్' మూవీ ఈ నెల 11న ఇంగ్లీష్‌తో పాటు భారతీయ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. అలానే పుల్కిత్ దర్శకత్వంలో రాజ్ కుమార్ రావ్ ప్రధాన పాత్రలో నటించిన గ్యాంగ్ స్టర్ డ్రామా మాలిక్ చిత్రం కూడా ఈ నెల 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఓటీటీల్లోకి వచ్చే మూవీస్/వెబ్ సిరీస్‌లు విషయానికి వస్తే.. జులై 8 – మూన్ వాక్ (మలయాళం మూవీ – జియో హాట్ స్టార్), కరాటే కిడ్ (అమెజాన్ ప్రైమ్ వీడియో), ది పొనీషియన్ స్కీమ్ (ప్రైమ్ వీడియో), ది అన్ హౌలీ ట్రినిటీ (అమెజాన్ ప్రైమ్ వీడియో), వాచ్ ది స్కైస్ (అమెజాన్ ప్రైమ్ వీడియో), భైరవం ( జీ5 తెలుగు), జులై 9 –బల్లార్డ్ (ఇంగ్లీష్ సిరీస్ – ప్రైమ్ వీడియో), రిఫార్మ్‌డ్ (జియో హాట్ స్టార్), అండర్ ఏ డార్క్ సన్ (వెబ్ సిరీస్ – నెట్ ఫ్లిక్స్), జియామ్ (నెట్ ఫ్లిక్స్) లో స్ట్రీమ్ కానున్నాయి. జులై 10 – 7 బియర్స్ (యానిమేటెడ్ సిరీస్ – నెట్ ఫ్లిక్స్), బ్రిక్ (నెట్ ఫ్లిక్స్), ఏ బ్రదర్ అండ్ సెవెన్ సిబ్లింగ్స్ (నెట్ ఫ్లిక్స్), జులై 11 – నరివెట్ట (సోనీ లివ్), ఆప్ జైసా కోయి (నెట్ ఫ్లిక్స్), కలియుగం (సన్ నెక్ట్స్), మిస్టర్ అండ్ మిస్ బ్యాచిలర్ (మనోరమ మ్యాక్స్), కర్కి (సన్ నెక్ట్స్), మిస్టర్ రాణి (లయన్స్ గేట్ ప్లే), స్పెషల్ ఓపీఎస్ (జియో హాట్ స్టార్), ఏ మోస్ట్ కాప్స్ (నెట్ ఫ్లిక్స్), ఫోర్ ఇయర్స్ లేటర్ (లయన్స్ గేట్ ప్లే), మేడ్ యాజ్ డెస్టినేషన్ వెడ్డింగ్ (నెట్ ఫ్లిక్స్), ది రియల్ హౌస్ వైవ్స్ ఆఫ్ ఆరెంజ్ కంట్రీ సీజన్ 9 (జియో హాట్ స్టార్), డ్రాప్ (ప్రైమ్ వీడియో), నోబు (ప్రైమ్ వీడియో), పేవ్‌మెంట్స్ , సావరిన్ (ప్రైమ్ వీడియో), జులై 13 – బ్యూరీడ్ ఇన్ ద బ్యాక్ యార్డ్ సీజన్ 6 (జియో హాట్ స్టార్) చిత్రాలు స్ట్రీమ్ కానున్నాయి.

# ఆ క్రికెటర్‌తో అనవసరంగా డేటింగ్ చేసా..

టాలీవుడ్ లో ఈ అమ్మడు ఓ హాట్ బ్యూటీ. తన అందంతో ఎంతో మంది కుర్రాళ్ళ గుండెల్లో బాణాలు గుచ్చింది. హీరోయిన్ గా రాణిస్తూనే స్పెషల్ సాంగ్స్ తో అదరగొట్టింది. నిజానికి హీరోయిన్ గా కంటే స్పెషల్ సాంగ్స్ తోనే ఎక్కువ పాపులర్ అయ్యింది ఈ వయ్యారి భామ. కెరీర్ బిగినింగ్ లో ఈ చిన్నది పలు యాడ్స్ చేసి ప్రేక్షకులను మెప్పించింది. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళం సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. ఈ బ్యూటీ ఇప్పుడు గ్లామర్ పాత్రలకే పరిమితం అయ్యింది ఈ చిన్నది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? స్టార్ హీరోలతో స్టెప్పులేసింది.. అలాగే స్టార్ క్రికెటర్స్ తో ఎఫైర్స్ పెట్టుకుంది ఈ భామ. తాజాగా ఆమె స్టార్ క్రికెటర్ గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఇంతకూ ఆ భామ ఎవరంటే.. రాయ్ లక్ష్మి 2005లో తమిళ చిత్రం "కర్క కసదర"తో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. అదే ఏడాది కన్నడ చిత్రం "వాల్మీకి" లో శివ రాజ్‌కుమార్ సరసన నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో "కంచనమాల కేబుల్ టీవీ" (2005), "నీలి మేఘం" (2012), "బలుపు" (2013) వంటి చిత్రాలలో నటించింది. అలాగే స్పెషల్ సాంగ్స్ లోనూ అదరగొట్టింది. పవన్ కళ్యాణ్, చిరంజీవి, బాలకృష్ణలాంటి స్టార్ హీరోలతో స్టెప్పులేసింది. ప్రస్తుతం ఈ బ్యూటీ సినిమాల స్పీడ్ తగ్గించింది. నటి రాయ్ లక్ష్మీ మహేంద్ర సింగ్ ధోనితో తనకు గతంలో ఉన్న రిలేషన్‌షిప్ గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. రాయ్ లక్ష్మీ ధోనితో తన సంబంధాన్ని "ఒక మచ్చ" గా అభివర్ణించింది. భవిష్యత్తులో తన పిల్లలు ఈ విషయం గురించి ప్రశ్నిస్తే తాను ఎలా సమాధానం చెప్పాలోనని ఆందోళన వ్యక్తం చేసింది. అలాగే గతంలో ధోనితో తనకు సంబంధం ఉందని వచ్చిన వార్తలను తాజాగా తవ్వి తీస్తున్నారని, ఇంటర్నెట్‌లో ఈ విషయాలు ఇప్పటికీ వైరల్ అవుతున్నాయని రాయ్ లక్ష్మీ అసహనం వ్యక్తం చేసింది. ఈ పిచ్చి ప్రచారాన్ని దూరం పెట్టాలని కోరింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332